ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
గురువారం 12-02-2026 పేజీలు : 16

## మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతం

- రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని పలు పోలింగ్ కేంద్రాల ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



3 పేజీలో...



మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( బాలురు) లో తన ఓటు హక్కు వినియోగించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు



3 పేజీలో...

# ఫుట్‌పాత్‌ల విముక్తికి జీహెచ్ఎంసీ కఠిన చర్యలు

- గాజులరామారం చౌరస్తా - సూరారం కట్ట మైసమ్మ మార్గంలో ఆక్రమణల తొలగింపు
- స్వచ్ఛందంగా తొలగించుకోకపోతే చట్టపరమైన చర్యలు తప్పవు: డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణ రెడ్డి



కొంపల్లి, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, పాదచారుల రాకపోకలకు కలుగుతున్న అంతరాయాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ కొంపల్లి సర్కిల్--56 అధికారులు ఆక్రమణలపై దృష్టి సారించారు. బుధవారం గాజులరామారం చౌరస్తా నుండి సూరారం కట్ట మైసమ్మ దేవాలయం వరకు ప్రధాన రహదారిపై ఉన్న అనధికార నిర్మాణాలను తొలగించారు. ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణ రెడ్డి స్వయంగా పర్యవేక్షించారు.ప్రధాన రహదారిపై ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తూ ఏర్పాటు చేసిన చిరు వ్యాపారాల షెడ్లు, పుష్‌కార్టులు, తాత్కాలిక కట్టడాలు, అనధికారంగా నిలిపిన వాహనాలను అధికారులు తొలగించారు.

11 పేజీలో...

# నేరేడుచర్ల మున్సిపాలిటీలో ముగిసిన పోలింగ్

- 79.24% పోలింగ్ నమోదు
- ఎన్నికల సరళిని పరిశీలించిన మంత్రి, ఉత్తం కుమార్ రెడ్డి



8 పేజీలో...

దమ్మన్నపేట తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతికి

## దరఖాస్తుల ఆహ్వానం




గంభీరావుపేట ఫిబ్రవరి 11(విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండలం దమ్మన్నపేట్ తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి లో ప్రవేశం పొందడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఏ. శ్రీలత బుధవారం పత్రిక ప్రకటనలో తెలియజేశారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఫిబ్రవరి 28. ఆరవ తరగతి అందుబాటులో 100 సీట్లు ఉన్నాయని, మరియుఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు మిగిలిన సీట్లకు దరఖాస్తు చేసుకోగలరని, తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి వెబ్సైట్ టీజీ ఎమ్మెస్, తెలంగాణ గౌట్ ఇన్ లో అప్లై చేసుకోవాలని కోరారు.

# పెళ్లిలకు కట్నాకనుకలు నిషేధించిన లోకారి (కె) గ్రామస్తులు



**-వధూవరులకు 69,000 ఆర్థికసాయం అందించి ఆదర్శం 140 కుటుంబాలు**

గాదిగూడ,ఫిబ్రవరి 11(విజన్ ఆంధ్ర ):మండల కేంద్రంలోని లోకారి గ్రామ ఆదివాసీలు పెళ్లిలకు కట్నకానుకలు నిషేధించాలని ఏకమయ్యారు.దింతో బుధవారం లోకారి కె గ్రామ పటేల్,గ్రామస్తుల సమక్షంలో 140 కుటుంబాలు తోచినంత పొదుపు చేసి పెళ్లి కొడుకు కుటుంబానికి 42,వేలు పెళ్లి కూతురు కుటుంబానికి 27,వేలు మొత్తం 69,వేలు ఆర్థికసాయన్ని అందించి ఆదర్శంగా నిల్చారు.వధూవరుల కుటుంబ సభ్యులు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పటేల్ మెస్రం భీంరావు,మెస్రం జగ్గేరావ్,తొడసం సోము,కారోబారి ఝరి రైయ్ సెంటర్ సార్మేడి మండాడి దౌలత్ రావు,కొడప కాశిరామ్,సిడం రాము,మెస్రం గంగు,సర్పంచ్ మండాడి పుష్పలత జాకు,ఉప సర్పంచ్ ఆత్రం చందు,మాజీ సర్పంచ్ మెస్రం దేవురావ్,మాజీ ఎంపీటీసీ సిడం నాగోరావ్,వెడ్మ జ్యోతిరాం,సిడం అంబురావ్,మెస్రం రాము,ఆత్రం సంతోష్,కొట్నాక్ సీతారాం,కోవ మహేష్,సంజు, కోమరం భీం యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవాలి



కాగజ్ నగర్ ఫిబ్రవరి11(విజన్ ఆంధ్ర) : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం గుడ్ల బోరి రైతు వేదికలో ఫర్టిలైజర్ యూరియా బుకింగ్ ఆప్ పైన వ్యవసాయ విస్తరణ అధికారి అంజన్న రైతులకు అవగాహనా కల్పించారు.వారు మాట్లాడుతూ ఫర్టిలైజర్ యూరియా బుకింగ్ ఆప్ లో యూరియా బుకింగ్ ఎలా చేయాలనేది పవర్ పాయింట్ ద్వారా వివరించారు అనంతరం రైతులు యూరియా ఆప్ లో బుకింగ్ చేసుకున్నాక ఒక బుకింగ్ నెంబర్ వస్తుందని తెలిపారు.రైతులు వారికీ నచ్చిన షాప్ లో మన డివిజన్ పరిధిలో గల ఏ మండలం లోనైనా యూరియా బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు.అలాగే కౌలు రైతులకు కూడా బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని,పట్టా లేని భూములకు కూడా పంట నమోదు చేసుకున్నాక వారికీ కూడా యూరియా బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు రైతులు బుకింగ్ చేసుకున్నాక ఐ డి నెంబర్,ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ తీసుకోని రాగలరని అన్నారు ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# లక్కారంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

ముత్తారం,ఫిబ్రవరి 11(విజన్ ఆంధ్ర) : బుధవారం ముత్తారం మండలంలోని లక్కారం గ్రామ పంచాయితీలో యూనియన్ బ్యాంక్ బేగంపేట్ బ్రాంచ్ మేనేజర్ గోపి కృష్ణ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ అత్తే చంద్రమౌళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు నిర్వాహకులు మాట్లాడుతూ బ్యాంకు లావాదేవీలు ప్రతి ఖాతదారుడు ఆధార్ లింక్,పాన్ కార్డు లింక్,ఇన్సూరెన్స్ చేయించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్లూరి రాజ కుమార్,బ్యాంకు సిబ్బంది సదానందం,అశోక్, గ్రామస్థులు పాల్గొన్నారు.



# కొండగట్టులో రేణుక ఎల్లమ్మ పట్నాల వేడుకలు

మల్యాల. ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర) : మల్యాల మండలం ముత్యంపేట పరిధిలోని కొండగట్టులో శ్రీ రేణుక ఎల్లమ్మ పట్నాల వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి నుండే ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మంగళవారం రాత్రి 10 గంటలకు లందకు వెళ్లి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొండగట్టుకు తీసుకువచ్చారు. బుధవారం తెల్లవారుజామున 5 గంటలకు మంగళవాయిద్యాలు, బైండ్ల చప్పుళ్లు, కళాకారుల రకరకాల వేషధారణల మధ్య అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించారు గౌడ కులస్తులు తమ కుటుంబ సమేతంగా తరలివచ్చి, అమ్మవారికి నైవేద్యం (బోనం) సమర్పించి, పట్నం వేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ పట్నాల వేడుకలను కుల సభ్యులంతా అత్యంత భక్తితో, ఐకమత్యంతో జరుపుకోవడం



ఆనవాయితీగా వస్తోందని సంఘం నాయకులు తెలిపారు. అమ్మవారి ఆశీస్సుల కోసం భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయ పరిసరాలు జనసందోహంగా మారాయి.

ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం ముఖ్య నాయకులు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దొంగ ఓట్లు వేసేందుకు ప్రయత్నించిన ముగ్గురిపై కేసు నమోదు

నిజామాబాద్ ఫిబ్రవరి 11: ( విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖిల్లా రోడ్డులో గల గోల్డెన్ జూబ్లీ స్కూల్లో దొంగ ఓటు వేసేందుకు ప్రయత్నించిన యువతి పై రెండవ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. దొంగ ఓటు వేసేందుకు వచ్చిన యువతిని అనుమానించిన సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. అదేవిధంగా బోధన్ పట్టణం లో రాకాసిపేట్ గోశాలలో వేరే వారికి సంబంధించిన పత్రాలను సృష్టించి ఓటు వేయడానికి ప్రయత్నించిన ఇద్దరిపై ఫోర్జరీ కేసు నమోదు చేశారు.




బోధన్ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా, రాకాసిపేట్ లోని బూత్ నేతీ 24, గోశాల ఏరియాలో బూత్ నేతీ. 78 లోని పోలింగ్ కేంద్రాల్లో ఇతరుల పేర్లతో ఓటు వేయడానికి ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్ల గుర్తింపు కార్డులను తనిఖీ చేస్తున్న సమయంలో, నిందితులు తప్పుడు గుర్తింపు పత్రాలతో ఓటు వేయడానికి ప్రయత్నించారు. అక్కడే ఉన్న పోలింగ్ ఏజెంట్లు, ఎన్నికల సిబ్బందికి అనుమానం వచ్చి వారిని విచారించగా, వారు దొంగ ఓట్లు వేయడానికి వచ్చినట్లు తేలింది. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను సదరు వ్యక్తులపై ఎన్నికల నియమావళి ప్రకారం, సంబంధిత చట్టాల కింద కేసులు నమోదు చేసినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. ఎవరైనా ఇతరుల ఓటు వేయడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బోధన్ ఎస్హెచ్ఓ హెచ్చరించారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న కలెక్టర్ దంపతులు

జనగామ ఫిబ్రవరి 11 ( విజన్ ఆంధ్ర ) : జనగాం, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీల పరిధిలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ బుధవారం ఉదయం 7 గంటలకు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైంది. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచే ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. మహిళలు, వృద్ధులు, యువత ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డాక్టర్ సయ్యద్ అమ్రిన్ దంపతులు జనగాం లోని సెయింట్ మేరీస్ స్కూల్ లో తమ ఓటు హక్కు ను ఉపయోగించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, ర్యాంపులు, వీల్‌చైర్లు తదితర మౌలిక సదుపాయాలు సమృద్ధిగా కల్పించినట్లు తెలిపారు. పోలింగ్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తూ పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా కొనసాగుతోందని అన్నారు. పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనుందని, అర్హులైన ప్రతి ఓటరు ఆలస్యం చేయకుండా పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పిలుపునిచ్చారు.



# ఉద్దేశపూర్వకంగా బిఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేశారు

**హుస్నాబాద్ లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది**

**హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 11 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని,గత 24 గంటలుగా ఉద్దేశపూర్వకంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఆరోపించారు. ఈ సందర్భంగా పోలింగ్ అయిన తర్వాత సాయంత్రం బిఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతూ హుస్నాబాద్ లో దుకాణాల మూసివేతతో కర్ఫ్యూ వాతావరణం ఎందుకు అని ప్రశ్నించారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ పోలీసు యంత్రాంగాన్ని పూర్తిగా వినియోగించుకుని ఎన్నికలను తమకు అనుకూలంగా మలిచారని ఆరోపించారు.ఇలాంటి పరిస్థితులు గత దశాబ్దాలుగా ఎప్పుడూ చూడలేదని,ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా కొత్త రాజకీయ సంస్కృతికి నాంది పలికినట్టుగా ఉందని పేర్కొన్నారు.ఇంకా గత 24 గంటలుగా ఉద్దేశపూర్వకంగా బీఆర్ఎస్ అభ్యర్థుల ఇళ్ల ముందు పోలీసు పహారా ఏర్పాటు చేసి భయభ్రాంతుల వాతావరణం సృష్టించారని తెలిపారు. అదేవిధంగా హుస్నాబాద్ పట్టణంలో సాయంత్రం 8 గంటలకే దుకాణాలను బలవంతంగా మూసివేసి కర్ఫ్యూ వాతావరణం తీసుకువచ్చారని విమర్శించారు. ఇలాంటి చర్యలు ప్రజలను ఓటు హక్కు వినియోగించకుండా అడ్డుకునే కుట్రలేనని,అయినా ప్రజల మద్దతు పూర్తిగా భారత రాష్ట్ర సమితి పార్టీ వైపేనని తమకు గట్టి నమ్మకం ఉందని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యంత అంకితభావంతో పనిచేశారని ప్రశంసిస్తూ,రాబోయే ఫలితాల్లో బీఆర్ఎస్ పార్టీ మంచి విజయాలు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇలాంటి వాతావరణం ప్రజాస్వామ్యానికి ముప్పని, భవిష్యత్తులో మళ్లీ ఇటువంటి పరిస్థితులు రాకూడదని ప్రభుత్వాన్ని బాధ్యతగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో స్థానిక బిఆర్ఎస్ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామగుండం మేయర్ పీఠం పై ఎగిరేది గులాబీ జెండానే...

➡కాంగ్రెస్ దుర్మార్గాపు అరాచక పాలనకు ప్రజలు బుద్ధి చెప్పబోతున్నారు.

➡ఓటు హక్కు వినియోగించుకున్న రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని ఫిబ్రవరి-11(విజన్ ఆంధ్ర) : రామగుండం మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా నిలుస్తారని, మెజార్టీ స్థానాలను బీఆర్ఎస్ పార్టీ రామగుండం మేయర్ పీఠాన్ని సాధించడం ఖాయమని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు.
బుధవారం 45వ డివిజన్ లో ఆయన తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...
రామగుండం నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాల జరుగుతున్న కాంగ్రెస్ దుర్మార్గపు అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడుతారన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. బెదిరింపులతో ఎన్ని ఇబ్బందులు పెట్టినా నామినేషన్లు విత్ డ్రా చేయించిన రామగుండం కార్పొరేషన్ ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ పక్షాన నిలిచారన్నారు. తొలి సీఎం కేసీఆర్ పరిపాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందించడం జరిగిందన్నారు. సంక్షేమ సారధి కెసిఆర్ పాలన ప్రజలందరూ కోరుతున్నారన్నారు రాబోవు కాలంలో తిరిగి కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని తెలిపారు.



## ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు

నిజామాబాద్ ఫిబ్రవరి11:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో జిల్లాకు చెందిన ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు వారిలో టీ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ 47వ డివిజన్లో సన్నవర్ హైస్కూల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.నిజామాబాద్ ఎంపీ అరవింద్ ధర్మపురి 45వ డివిజన్ లో గవర్నమెంట్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా హరిచరణ్ మార్వాడి హై స్కూల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి గుపనపల్లిలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి 23వ వార్డులో తన ఓటు హక్కును కుటుంబ సమేతంగా వినియోగించుకున్నారు, చీఋఋఋఋ బతీఋఋ ఎవజవక్రశీజూఎవత్ ఎఋఋఅతీఋఋ కేశ వేణు 43 డివిజన్ కాకతీయ ఒలంపియాడ్ సుభాష్ నగర్ నందు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతం...

గోదావరిఖని ఫిబ్రవరి-11(విజన్ ఆంధ్ర) జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం కలెక్టర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రామగుండం కార్పొరేషన్ పరిధిలో జ్యోతి నగర్ టిటిఎస్ జడ్.పి.హెచ్.ఎస్, పిటిఎస్ ఎన్టిపిసి ఎస్.టి క్లెయిర్స్, గౌతమ్ నగర్ లోని ప్రగతి పాఠశాల, రాంనగర్ లోని హోలీ హై స్కూల్, అమరావతి హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల్లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల వరకు లక్షా 01 వేయి 470 మంది (56.49) శాతం తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. ఉదయం 9 గంటల వరకు 9.5 శాతం, 11 గంటలకు 24.31 శాతం, 1 గంట వరకు 42.12 శాతం పోలింగ్ నమోదైందని, 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకోనున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తామని అన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్ లను పటిష్ఠ భద్రతతో స్ట్రాంగ్ రూం కు తరలించే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట రామగుండం తహసిల్దార్ ఈశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఎస్సిఎంకెఎస్ - బిఎంఎస్ పాల్గొనదు

**- రాజకీయ ప్రేరేపిత సమ్మెలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ పాల్గొనదు**

**- వెల్లడించిన యాదగిరి సత్తయ్య అధ్యక్షులు**

నస్పూర్, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ప్రభుత్వ ఆధీనం నుండి రావలసిన విద్యుత్తు, బొగ్గు బకాయిలు సుమారు రూ.51,149 కోట్లు వెంటనే చెల్లించాలి. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా కార్యాలయంలో నాతాడి శ్రీధర్ రెడ్డి ఏరియా వైస్ ప్రెసిడెంట్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా యాదగిరి సత్తయ్య అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ... ఫిబ్రవరి 12వ తారీకున వామపక్ష కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు జరపతలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక, రాజకీయ ప్రేరేపిత సమ్మెలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ పాల్గొనదని తెలిపినారు. భారతదేశంలో బూజు పట్టిన చట్టాలను ఆదర్శవంతమైన ప్రజాస్వామ్య దేశంలో సుమారు 40 కోట్ల సంఘటిత అసంఘటిత క్షేత్రంలో పనిచేయుచున్న కార్మికులకు వర్తించే విధంగా చారిత్రాత్మకమైన చట్టాలను, కొన్ని రాజకీయ పార్టీలు, అనుబంధంగా ఉన్న కార్మిక సంఘాలు రాజకీయ ప్రేరేపిత విచ్ఛిన్నకర సమ్మె చేయడం పరిశ్రమల ప్రగతి పరిశ్రమల పరిరక్షణ దేశ అభివృద్ధి కార్మికుల ఆర్థిక ప్రయోజనాలను తాకట్టు పెట్టే విధంగా వ్యవహరిస్తున్న రాజకీయ పార్టీలు అనుబంధ సంఘాల నాయకులు దుష్ప్రచారం చేయడం మానుకోవాలని గతంలో చట్టాలు దేశంలో 7 కోట్ల సంఘటిత, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకే వర్తించేటివని గుర్తు చేసినారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడులు గురించి పూర్తి వివరణ కేంద్ర ప్రభుత్వం 29 పాత బూజు పట్టిన కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో దేశంలో ఉన్న సంఘటిత అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు శ్రామికులకు ఆదర్శవంతమైన చట్టాలను తీసుకువచ్చిన 4 కొత్త లేబర్ కోడులు గురించి పూర్తి వివరణతో తెలిపినారు. దేశంలో పనిచేస్తున్న సుమారు 40 కోట్ల మంది సంఘటిత, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు శ్రామికులకు వర్తించే విధంగా కార్మిక శ్రామిక ఆకర్షణగా ఆదర్శవంతమైన ప్రజాస్వామ్య పద్ధతిలో ఉన్నాయని తెలిపినారు. 4 లేబర్ కోడులు - పూర్తి వివరణ కేంద్ర ప్రభుత్వం "ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్" (వ్యాపార సౌలభ్యం) కార్మికుల సంక్షేమం రెండింటినీ దృష్టిలో ఉంచుకుని ఈ మార్పులు చేసింది. వేతనాల కోడ్ జీతాలు, బోనస్లకు సంబంధించినది.



అందరికీ కనీస వేతనం: ఇంతకు ముందు కొన్ని రంగాలకే పరిమితమైన కనీస వేతన చట్టం, ఇప్పుడు అన్ని రకాల పరిశ్రమలు ఉద్యోగులకు వర్తిస్తుంది. సకాలంలో జీతాలు: కార్మికులకు నిర్ణీత సమయంలోగా జీతాలు చెల్లించాలని ఉన్నదని తెలిపినారు. సమాన పనికి సమాన వేతనం:లింగ భేదం లేకుండా (స్త్రీ, పురుషులు) ఒకే పనికి సమాన వేతనం ఇవ్వాలి. సామాజిక భద్రత కోడ్ ఇది కార్మికుల భవిష్యత్తు మరియు ఆరోగ్య భద్రతకు సంబంధించినదని, గిగ్ వర్కర్లకు రక్షణ, స్విగ్గీ, జొమాటో, ఓలా, ఊబర్ వంటి సంస్థలలో పనిచేసే 'గిగ్ వర్కర్ల'కు మరియు అసంఘటిత రంగ కార్మికులకు మొదటిసారిగా సామాజిక భద్రత (ఈ ఎస్ ఐ సి, పిఎఫ్ వంటివి) కల్పించారు. అందరికీ ఈఎస్ఐ (ఈ ఎస్ ఐ) ప్రమాదకరమైన పనులు చేసే అన్ని సంస్థలలోని కార్మికులకు ఈ ఎస్ ఐ సౌకర్యం తప్పనిసరిగా ఉంటుందని తెలిపినారు. గ్రాట్యుటీ ఇంతకుముందు 5 సంవత్సరాలు పనిచేస్తేనే గ్రాట్యుటీ వచ్చేదని, ఇప్పుడు కాంట్రాక్ట్ ఉద్యోగులకు, జర్నలిస్టులకు పరిమితిని తగ్గించే అవకాశం ఉందని బి.ఎం.ఎస్ కృషి చేస్తుందని తెలిపినారు. పారిశ్రామిక సంబంధాల కోడ్ ఇది కంపెనీలు, కార్మిక సంఘాల మధ్య సంబంధాలకు సంబంధించినది.

(ఇది కొంత వివాదాస్పదమైనది)

హైర్ అండ్ ఫైర్ : 300 మంది వరకు కార్మికులు ఉన్న కంపెనీలు, ప్రభుత్వ అనుమతి లేకుండానే ఉద్యోగులను తొలగించవచ్చు లేదా కంపెనీని మూసివేయవచ్చు (ఇంతకు ముందు ఈ పరిమితి 100 మందిగా ఉండేది) దీనివల్ల ఉద్యోగ భద్రత తగ్గుతుందనేది ప్రధాన ఆరోపణ ఉన్నదని సమ్మె నిబంధనలు: కార్మికులు సమ్మెకు వెళ్లాలంటే 14 రోజుల ముందుగానే నోటీసు ఇవ్వాలి. ఇది ఆకస్మిక సమ్మెలను నివారిస్తుంది.
వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కోడ్ ఇది పని ప్రదేశంలో భద్రతకు సంబంధించినది.
పని గంటలు: రోజుకు గరిష్టంగా 8గంటల పని దినం ఉండాలి. ఓవర్ టైం చేస్తే దానికి రెట్టింపు వేతనం ఇవ్వాలి.
వలస కార్మికులు: అంతరాష్ట్ర వలస కార్మికులకు రేషన్, వసతి మరియు భద్రత కల్పించే బాధ్యత యజమానిదే.
మహిళల పని వేళలు: మహిళలు రాత్రి షిఫ్టుల్లో (రాత్రి 7 నుండి ఉదయం 6 వరకు) పనిచేయడానికి అంగీకరిస్తే, వారికి తగిన భద్రత కల్పిస్తూ అనుమతించవచ్చు. మద్దతు: వేతనాల కోడ్, సామాజిక భద్రత కోడ్ కార్మికులకు మేలు చేస్తాయని, ఇవి చారిత్రాత్మకమైన చట్టాలని ఎస్సిఎంకెఎస్ - బిఎంఎస్ భావిస్తోందని తెలిపినారు. అభ్యంతరం: మిగిలిన రెండు కోడులలో (ముఖ్యంగా పారిశ్రామిక సంబంధాల కోడ్) కొన్ని నిబంధనలు కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయని, వాటిని మార్పు చేయాలని కేంద్ర మంత్రికి వినతి పత్రం ఇవ్వామని, మంత్రి హామీ ఇచ్చారని తెలిపినారు రాజకీయ కారణాలతో చేసే సమ్మెలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ పాల్గొనడం లేదని తెలిపినారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన విద్యుత్తు బొగ్గు బకాయిలు, ఆర్థిక నిధులు చెల్లింపులకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రతిపాదికన సింగరేణి పరిశ్రమకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు, తెలంగాణ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, తమిళనాడు స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్, రాష్ట్రంలో ఉన్న సిమెంటు పరిశ్రమలు, మహారాష్ట్ర స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, తమిళనాడు స్టేట్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్, టి ఎస్ పి సి సి తెలంగాణ పవర్ కోఆర్డినేషన్ కమిటీ ఎలక్ట్రిసిటీ సంస్థల ద్వారా సింగరేణి రావలసిన సుమారు రూ.51,149 కోట్లు యుద్ధ ప్రతిపాదికన చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. సింగరేణి సంస్థ నిత్యం ఆర్థిక లావాదేవీలు, నిర్వహణకే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆర్థిక సంక్షోభం కారణంగా కొత్త దంపర్లు డోజర్లు హాలర్లు తదితర ఆధునిక యంత్రాలను కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపినారు. శ్రీరాంపూర్ ఏరియా కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న రాగం రాజేందర్ కార్యదర్శి, రాజా రామ్ కిరణ్ జాయింట్ సెక్రెటరీ, కొమ్ము బాపు, కుంట రాజు, కుమ్మరి చంద్రశేఖర్, బుర్ర అరుణ్ గౌడ్, శేఖర్ యాదవ్, బొలిశెట్టి మహేష్, నీరటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ



తానూర్, ఫిబ్రవరి 12(విజన్ ఆంధ్ర): మండల కేంద్రమైన తానూర్ లో దీర్ఘకాలంగా ఉన్న నీటి ఎద్దడిని తీర్చేందుకు ఆదివారం మినీ వాటర్ ట్యాంకుల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఫారుక్, మాజీ సర్పంచ్ మాధవరావు పటేల్, వార్డు సభ్యులు సాయినాథ్, షాబాజ్, వాజిద్, పండరీ, నాయకులు రఫీక్ ఖాన్, దేవిదాస్, అబ్దుల్ కరీం, నయుం ఖాన్ మరియు గ్రామస్తులు పాల్గొని పనులను ప్రారంభించారు, ఈ ట్యాంకులతో గ్రామస్థుల నీటి కష్టాలు తీరనున్నాయి.

## ఝరాసంగంలో మహాశివరాత్రి నవాహ్నిక బ్రహ్మోత్సవాలకు ఘన ఆరంభం



జహీరాబాద్ ఫిబ్రవరి 11 (విజనఆంధ్ర) : అష్ట తీర్థాల సంగమం, దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన సంగారెడ్డి జిల్లా ఝరాసంగం శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి నవాహ్నిక బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు ఫిబ్రవరి 11 నుండి 19 వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ వర్గాలు తెలిపారు. మొదటి రోజు సందర్భంగా అంకురార్పణ, ధ్వజారోహణము, విఘ్నేశ్వర పూజ, రుద్రాభిషేకము కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం రాత్రి పల్లకి సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పల్లకి సేవలో స్వామివారిని అలంకరించి గ్రామప్రదక్షిణగా తీసుకెళ్లగా భక్తులు భారీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చంద్రశేఖర్, ఆలయ ఈఓ శివ రుద్రప్ప, ఆలయ ధర్మకర్తలు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, వాహన సేవలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామివారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

## అనారోగ్యంతో రెవెన్యూ అసిస్టెంట్ మృతి

నడిగూడెం,ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన కాంపాటి సాయిలు(49)బుధవారం ఉదయం అనారోగ్యంతో కన్నుమూశారు.ఆయన మోతె మండల రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ అసిస్టెంట్గా పనిచేస్తూ బాధ్యతాయుతంగా సేవలందిస్తున్నారు.కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సాయిలు బుధవారం ఉదయం పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఆయన మృతి వార్త తెలిసిన వెంటనే రెవెన్యూ శాఖ సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.మృతుడికి భార్య జానమ్మ,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.సాయిలు మృతి పట్లరెవెన్యూసిబ్బంది,గ్రామ సర్పంచ్ వెంపటి రామారావు,గ్రామ ప్రజలు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించారు.సాయిలు మృతి పట్ల పలువురు అధికారులు సంతాపం తెలియజేస్తూ,ఆయనసేవలను స్మరించుకున్నారు.



## ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి



కొండ మల్లెపల్లి: విజన్ ఆంధ్ర న్యూస్: కొండమల్లేపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అమాలి కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమ్మె వాల్ పోస్టర్ మంగళవారం ఆవిష్కరణ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని విద్యుత్ సవరణ చట్టం 2005. వి బి జి రామ్ జి చట్టం విత్తన సవరణ బిల్లు ఎల్ఐసి లో 100% విదేశీ పెట్టుబడులు అనుమతించడం ఉపసంహరించుకోవాలని కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ 10 కేంద్ర కార్మిక సంఘాల్లో రైతు సంఘాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు బ్యాంకు ఇన్సూరెన్స్ పబ్లిక్ సెక్టార్ లో పనిచేసే వారి వ్యతిరేకంగా విధానాలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 2026 ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గ మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని కేంద్ర రాష్ట్ర ఉద్యోగ కార్మిక సంఘాల తెలంగాణ రాష్ట్ర కమిటీలు నిర్ణయించాయి.రాష్ట్రంలో కార్మికుల ఉద్యోగులు ప్రజలు ప్రజాతంత్ర వాదులు ప్రజా సంఘాలు సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇచ్చి ప్రత్యక్షంగా పాల్గొనాలని ఏఐటియుసి కోరుతుంది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యులు అలమురి మల్లయ్య, ఏఐటియు సి మండల కార్యదర్శి వెంకటయ్య, అమాలి కార్మికులు రామావత్ బాలు, రామస్వామి, రామవత్ సోమల, నాను, శంకర్,శీను, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి..
### ఎన్నికల సామాగ్రీ పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్..



బోధన్, ఫిబ్రవరి10 (విజన్ ఆంధ్ర) : నేడు జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓటర్లకు సూచించారు. బోధన్ పట్టణంలోని విజయ మేరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సబ్ కలెక్టర్ వికాస్ మహతో తో కలిసి జిల్లా కలెక్టర్ త్రిపాఠి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా పట్టణంలోని 38వార్డులలో నిర్వహించే ఎన్నికలకు 111పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 10మంది జోనల్ అధికారులు, 16మంది ఆర్ఓలు, 16మంది ఏఆర్ఓలు, పిఓలు 155మంది, ఏపిఓలు 155మంది, ఒపీఓ లు 310 మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. బుధవారం ఉదయం 7నుండి సాయంత్రం 5గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రంలోకి గుట్కా, పాన్ మసాలాలు, సిగరెట్, అగ్గిపెట్టెలు, సెల్ ఫోన్లు, ద్రవ పదార్థాలు, ఇంకులు, ఎలక్ట్రానిక్ వస్తువులు నిషేధించడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు సంయమనం పాటించాలన్నారు. ఎన్నికలు పకడ్బందీగా, సవ్యంగా జరిగేందుకు రాజకీయ నాయకులు, ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఆమె వెంట మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, తహసీల్దార్లు విఠల్, సాయిలు, శశిభూషణ్, గంగాధర్, డిఈ యోగేష్ సిబ్బంది ఉన్నారు.

## జీడిమెట్ల సర్కిల్ పరిధిలో జోనల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

### - ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ వేగవంతం
### - ఆక్రమణల తొలగింపు, ట్రేడ్ లైసెన్సుల పరిశీలనకు కఠిన ఆదేశాలు

కుత్బుల్లాపూర్ , ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): జీహెచ్ఎంసీ కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని జీడిమెట్ల సర్కిల్--55 లో జోనల్ కమిషనర్ ఆకస్మికంగా పర్యటించి పలు అభివృద్ధి, శానిటేషన్ కార్యక్రమాలను సమీక్షించారు. ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ అమలు విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన, శుభ్రత పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాద్మా నగర్ క్రాస్ రోడ్ వద్ద కొనసాగుతున్న శానిటేషన్ కార్యక్రమాలను పరిశీలిస్తూ, రోడ్లపై పేరుకుపోయిన చెత్త, మురుగును పూర్తిగా తొలగించాలని సూచించారు. అదే విధంగా అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణాలు, రహదారులను ఆక్రమించిన నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఎన్ఫోర్స్‌మెంట్ బృందాలకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సూర్యనగర్, పాద్మా నగర్, చెరుకుపల్లి కాలనీ క్రాస్ రోడ్, రామకృష్ణ నగర్, తెలుతల్లి విగ్రహం పరిసరాలు, బ్యాంక్ కాలనీ, దుర్గ ఎస్టేట్స్, బీరప్ప నగర్ ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. నిర్మాణ వ్యర్థాలను రోడ్లపై వేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. వ్యాపార సంస్థల వద్ద ట్రేడ్ లైసెన్సుల పరిశీలన చేపట్టి, లైసెన్సులు లేని వ్యాపారాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా రోడ్లపై వ్యాపారం నిర్వహిస్తే సహించబోమని స్పష్టం చేశారు.

పార్కుల నిర్వహణపై కూడా కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించారు. పార్కుల్లో శుభ్రత, పచ్చదనం, తాగునీటి సదుపాయాలు, పిల్లల ఆటపరికరాల స్థితిని పరిశీలించి లోపాలుంటే వెంటనే సరిచేయాలని సూచించారు. ప్రజలకు శుభ్రమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే లక్ష్యమని పేర్కొంటూ, శానిటేషన్, ఆక్రమణల నియంత్రణలో రాజీ ఉండదని జోనల్ కమిషనర్ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో జీడిమెట్ల సర్కిల్--55 డిప్యూటీ కమిషనర్, శానిటేషన్ సిబ్బంది, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## పోలింగ్ సరళిని పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్

బోధన్, ఫిబ్రవరి11 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ సరళిని బుధవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పోలింగ్ బూత్ లలో పోలింగ్ సరళిని క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగపరచుకోవాలని , సిబ్బంది ఎక్కడ కూడా అలసత్వం వహించరాదని, ఓటర్లతో, ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలగాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమాలను తూ.చా తప్పకుండా ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా బోధన్, శక్కర్ నగర్ లోని మధుమ లాంచ హై స్కూల్, బస్తీ దవఖాన పోలింగ్ బూతులను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఆయన వెంట బోధన్ ఎ.సి.పి.శ్రీనివాస్, ఎస్హెచ్ఓ వెంకటనారాయణ, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రమేష్, బోధన్ రూరల్ ఎస్సై మచ్చెందర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై సంతోష్ రెడ్డి, ఎన్నికల సంబంధిత అధికారులు ఉన్నారు.

# ఇష్టం లేని పెళ్లి నేపథ్యంలో యువతి మృతి

**హాస్టల్‌లో పురుగుమందు సేవించి చికిత్స పొందుతూ కన్నుమూసిన శ్రావణి**
**-- అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు**

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుచిత్ర ప్రాంతంలో ఉన్న శ్రీదేవి న్యూ గర్ల్స్ అండ్ ఉమెన్స్ హాస్టల్‌లో నివసిస్తున్న యువతి అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. ఇష్టం లేని వివాహం నేపథ్యంలో ఈ దుర్ఘటన చోటుచేసుకున్నట్లు ప్రాథమిక సమాచారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, పొన్నం శ్రావణి (28), రంజిత్ కుమార్ భార్య. ఆమె తుర్కపల్లి ప్రాంతంలోని సాయి లైఫ్ సైన్స్ సంస్థలో ఉద్యోగం చేస్తూ సుచిత్రలోని మహిళల హాస్టల్‌లో నివసిస్తోంది. మూడు నెలల క్రితం తల్లిదండ్రులు తనకు ఇష్టం లేకుండానే రంజిత్ కుమార్‌తో వివాహం జరిపినట్లు కుటుంబ వర్గాల ద్వారా తెలిసింది. వివాహానంతరం భర్తతో కలిసి నివసించేందుకు ఆమె ఆసక్తి చూపకపోవడంతో కుటుంబ కలహాలు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 10న హాస్టల్‌లో ఉన్న సమయంలో శ్రావణి పురుగుమందు సేవించినట్లు తెలుస్తోంది. గమనించిన హాస్టల్ సిబ్బంది వెంటనే ఆమెను సమీపంలోని వెల్‌నెస్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ అత్యవసర చికిత్స అందించినప్పటికీ పరిస్థితి విషమించడంతో ఫిబ్రవరి 11 ఉదయం 6.44 గంటలకు ఆమె మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకుని వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి, కుటుంబ పరిస్థితులు, వివాహానంతర పరిణామాలు తదితర అంశాలపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పేట్ బషీరాబాద్ సిఐ విజయ వర్ధన్ వెల్లడించారు.



# శివ శివాని విద్యా సంస్థల్లో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహణ

**- విద్యార్థులు, అధ్యాపకులకు ఉచిత వైద్య పరీక్షలు**
**- ఎస్పీ సంపతి జ్ఞాపకార్థం కార్యక్రమం**

కొంపల్లి, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): శివ శివాని విద్యా సంస్థల ఆధ్వర్యంలో బుధవారం మెగా హెల్త్ క్యాంప్‌ను ఘనంగా నిర్వహించారు. కొంపల్లిలోని శివ శివాని డిగ్రీ కళాశాల, సోమాజిగూడ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకుల కోసం ప్రత్యేకంగా ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సంస్థ వ్యవస్థాపకులు ఎస్‌పి సంపతి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. హెల్త్ క్యాంప్‌లో భాగంగా ఈసీజీ, రక్తపోటు (బీపీ), రక్తంలో చక్కెర స్థాయి (షుగర్) పరీక్షలతో పాటు ఫిజీషియన్ కన్సల్టేషన్, పలు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వైద్యుల బృందం పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, అవసరమైన సూచనలు అందించారు. విద్యార్థులు, సిబ్బంది ఆరోగ్య పరిస్థితిని ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో శివ శివాని విద్యా సంస్థల వైస్ ప్రెసిడెంట్ డా. శైలేష్ సంపతి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ దీపికా సంపతి, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు సారిఖా రాజ్, మమత, అధ్యాపకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యం విద్యా ప్రగతికి పునాది అని నిర్వాహకులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తూ సమాజానికి సేవ చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.







# కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అద్దంకి దయాకర్ క్షమాపణ చెప్పాలి

## – ముస్తాబాద్‌లో బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో శనివారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మెట రాజు, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారిపై అహంకారపూరితంగా, అనుచితంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వెంటనే కేటీఆర్ గారికి క్షమాపణ చెప్పి, చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, సాధించుకున్న రాష్ట్రంలో ఐటీ మంత్రిగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన గొప్ప నాయకుడు కేటీఆర్ గారని పేర్కొన్నారు. అలాంటి నాయకుడిపై అసభ్యంగా మాట్లాడటం ఎంతమాత్రం సరికాదని వారు అన్నారు. అద్దంకి దయాకర్ దళిత సమాజానికి చెందిన ఎమ్మెల్సీగా ఉండి, గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన దళిత బంధును కాంగ్రెస్ ప్రభుత్వం బంధు చేస్తే కూడా ఒక్కనాడు స్పందించలేదని విమర్శించారు. అలాగే దళిత సమాజం అభివృద్ధి కోసం గానీ, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం గానీ నిధులు కోరిన సందర్భం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ముక్క మల్లయ్య, వై.డి. జహంగీర్, సుంచు కృష్ణ, శీలం వెంకటేష్, తలారి గొండయ్య, నర్సయ్య, శేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన మున్సిపాలిటీ ఎన్నికలు

**-ఎన్నికల సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ కే హరిత**
**-ఓటర్లు తో వచ్చిన చిన్న పిల్లతో ముచ్చటించిన జిల్లా ఎస్పీ నీతిక పంత్**
**-ఎటువంటి ప్రలోభాలకు లోగకూడదు ఎమ్మెల్సీ దండే విఠల్**

కాగజ్ నగర్ ఫిబ్రవరి 11(విజన్ ఆంధ్ర): కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా మున్సిపాల్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం నుండి ఓటర్లు ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. ఉదయం నుండి మొదలైన ఓటింగ్ సరళి మధ్యాహ్నం 3 గంటలకు వరకు కొనసాగింది ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో 13927 ఓట్లు ఉండగా 10117 ఓటర్లు ఓటు హక్కు ను వినియోగించుకున్నారు కాగజ్ నగర్ మున్సిపాలిటీలో 51205 ఓట్లు ఉండగా 28620 ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా వ్యాప్తంగా నమోదైంది. ఈ ఎన్నికల సరళి ని ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో గల పలు పాఠశాల లను జిల్లా కలెక్టర్ కే హరిత పరిశీలించారు. కాగజ్ నగర్ లో పట్టణం లో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, డేవిడ్ పరిశీలించారు. జిల్లాలో జరిగిన ఎన్నికల సంబందించి బందోబస్తు ను జిల్లా ఎస్పీ నీతిక పంత్ పరిశీలించారు. ఓటర్లు గుమికూడరదని పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరం పాటించాలని అన్నారు అనంతరం ఓటర్ల తో వచ్చిన చిన్న పిల్లలతో ముచ్చటించారు. వారితో మాట్లాడుతూ నువ్వు భవిష్యత్తు లో ఎం అవ్వాలని అనుకుంటున్నావు అని అడగగా నేను ఐపీస్ కావడమే తన లక్ష్యమని ఆ చిన్నారి సమాధానం ఇవ్వడం తో ఎస్పీ అభినందనలు తెలిపారు. కాగజ్ నగర్ పట్టణం లో పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను కలిసి పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎలాంటి ప్రలోభాలకు లొంగొద్దని అన్నారు.

# నేడు అచ్చంపేటకు మంత్రి వాకిటి శ్రీహరి రాక

**- పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు**



అచ్చంపేట ఫిబ్రవరి 11 ( విజన్ ఆంధ్ర ) : అచ్చంపేట పట్టణం వ ం రి య ౦ ౦ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపన కార్యక్రమాల లో పాల్గొనేందుకు రాష్ట్ర పశుసంవర్ధక క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి హాజరవుతున్నట్లు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు ఇందులో భాగంగా ఉదయం 11 గంటలకు అచ్చంపేట పట్టణంలో 10వ వార్డులో నూతన రోడ్డు మరియు డ్రైనేజీ పనులకు శంకుస్థాపన కార్యక్రమం 11:30 గంటలకు అమృత్ 2.0 కింద శనగకుంట పునరుద్దీకరణ మధ్యాహ్నం 12 గంటలకు 14 వ వార్డులో ల్యాండ్ స్కేపింగ్ లైటింగ్ మరియు కాంపౌండ్ వాల్ తో సహా భవనం బ్యాలెన్స్ పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు 12:30 గంటలకు పట్టణంలో మూడో వార్డులో సర్వేనెంబర్ 11 లో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణం కోసం శంకుస్థాపన ఒంటి గంటలకు మూడో వార్డులో నూతన వైయస్సార్ పార్క్ ఏర్పాటు కోసం శంకుస్థాపన మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు పట్టణంలోని మూడు వార్డులో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్ట నున్నారు ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీహరి తో పాటు స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ తో కలిసి పలు అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు అనధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

# వేములవాడ మున్సిపాలిటీలో ముగిసిన పోలింగ్

**అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తం**

వేములవాడ టౌన్ ఫిబ్రవరి 11(విజన్ ఆంధ్ర): వేములవాడ మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 5 గంటల వరకు అందిన గణాంకాల ప్రకారం మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 77.80 శాతం పోలింగ్ నమోదైంది. ఈ ఎన్నికల్లో మొత్తం 31,803 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, వారిలో 14,742 మంది పురుషులు, 17,055 మంది మహిళలు, మరియు ఆరుగురు ఇతరులు ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్లే అత్యధిక సంఖ్యలో తరలివచ్చి ఓటు వేయడం విశేషం. ఉదయం నుండే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరడంతో ఎన్నికల సందడి నెలకొంది. అధికారుల పర్యవేక్షణలో ప్రశాంతంగా ముగిసిన ఈ ఎన్నికల ద్వారా అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైంది.

# గ్రామ పాఠశాల సందర్శించిన సర్పంచ్

వెంకటాపురం ఫిబ్రవరి 11 విజన్ ఆంధ్ర : ములుగు జిల్లా, వెంకటాపురం మండల పరిధిలోని వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలోని బుధవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పిల్లలకి మధ్యాహ్నం భోజనం పై స్థానిక సర్పంచ్ రమ్య ఆరాతీశారు. మధ్యాహ్న భోజన సమయానికి పాఠశాల కు వెళ్లి పిల్లలతో మాట్లాడారు .మంచి నాణ్యమైన భోజనం అందించాలని సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్ కు సూచించారు.వారానికి ఎన్నిసార్లు ఎగ్స్ పెడుతున్నారని అడగగా సోమవారం, బుధవారం గురువారం వారానికి త్రీ టైమ్స్ ఎగ్స్ పెడుతున్నామని హేచ్ఎం తెలిపారు. తదుపరి విద్యార్థుల తో కలిసి సర్పంచ్ రమ్య భోజనం చేశారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ తీరును పరిశీలించిన సబ్ కలెక్టర్...



బోధన్, ఫిబ్రవరి 11(విజన్ ఆంధ్ర): బోధన్ పట్టణంలోని 38వార్డులకు మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా సబ్ కలెక్టర్ వికాస్ మహతో పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ తీరును పరిశీలించారు. బుధవారం ప్రత్యేక తనిఖీ బృందం, సీడీపీఓ పద్మ తో కలిసి సబ్ కలెక్టర్ పట్టణంలో ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగేలా విధులు చేపట్టాలని సిబ్బంది కి ఆదేశించారు.

# జరుగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు..



- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు.
- శ్రీ కాళేశ్వరం దేవస్థానం, ఈవో...! అర్చకుల ఆహ్వానం...

మహాదేవపూర్ ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలోని దక్షిణ కాశిగా ప్రసిద్దిగాంచిన మహా పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను బుధవారం ఆలయ ఈఓ, పూజారులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మరియు అర్చకులు కలెక్టర్ కు మహాశివరాత్రి ఉత్సవాల ప్రాధాన్యతను వివరించి, ఈ నెల 15 వ తేదీన నిర్వహించనున్న ప్రత్యేక పూజా కార్యక్రమాలు, జాగరణ, రథోత్సవం తదితర వేడుకలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. కలెక్టర్ రాహుల్ శర్మ మహాశివరాత్రి సందర్భంగా కాళేశ్వరం దేవస్థానానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తారని పేర్కొంటూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రత, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు వంటి అంశాల్లో సమగ్ర చర్యలు చేపట్టాలని సూచించారు. కాళేశ్వరం మహాక్షేత్రంలో మహాశివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మహేష్, పూజారి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాల పరిరక్షణ సమ్మెను జయప్రదం చేయండి

**- ఐ ఎఫ్ టి యు పిలుపు.....**

టేకులపల్లి విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 11 : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలని నూతన వ్యవసాయ చట్టాలను నూతన విద్యుత్ బిల్లును ఉపసంగించుకోవాలని తదితర డిమాండ్లతో నేడు జరుగు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సామక్య ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ పిలుపునిచ్చారు.టేకులపల్లి లో జరిగిన సమ్మె విజయవంతం కోరుతూ జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాల పరిరక్షణ కోసం జరుగుతున్న ఈ సమ్మెలో సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం బాధ్యతగా విధిగా స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొని నిరసనను పాలకులకు తెలియజేయాలని ఆయన అన్నారు కార్మికులు తమ యొక్క విధులను బహిష్కరించి ఈ సమ్మెలో పాల్గొనాలని ఈ సమ్మెలో బ్యాంకు సింగరేణి గ్రామపంచాయతీ భవన నిర్మాణ కార్మికులు మధ్యాహ్న భోజన కార్మికులు ఆశ అంగన్వాడి మిషన్ భగీరథ ఇంకా తదితర అత్యవసర విభాగాల కార్మికులు కూడా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఎన్నో ఏళ్లగా కార్మికులు కొట్లాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం బడా కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలను మార్చి కార్మిక వర్గం యొక్క చమటను పీల్చే విధంగా సవరణలు చేస్తున్నారని అన్నారు.కావున ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మూడు బిచ్చు ఈసం మహేష్ బోడ మంచా కానుగుల వెంకన్న మేకల వినోదు గుగులోతు రామారావు కత్తుల ఎర్రయ్య క్రాంతి కుమార్ జక్కుల వెంకన్న జంపన్న తార్య . వెంకటేశ్వర్లు భాస్కర్ అన్నాజీ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం ఉషా పోటీలో రాష్ట్రస్థాయికి ఎంపిక

చిలిపిచేడ్ ఫిబ్రవరి 11 విజన్ ఆంధ్ర: సిఎం కప్ క్రీడలలో భాగంగా మెదక్ జిల్లా స్థాయి ఉషా పోటీలను బుధవారం నాడు చిలిపిచేడ్ మండలంలోని శీలం పల్లి గేటు వద్ద గల చిలిపిచేడ్ రైతు వేదికలో మెదక్ జిల్లా ఉషా అసోసియేషన్ అధ్యక్షుడు పూర్ణచందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు ఈ సందర్భంగా తెలిపారు.ఇందులో జిల్లాకు చెందిన పలు మండలాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి పలువురు ప్రథమ స్థానంలో గెలిచారు. ప్రథమ స్థానంలో గెలుపొందిన క్రీడాకారులు ఈనెల 20 నుంచి 22 వరకు హైదరాబాద్ పట్టణంలో గల గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సెకండ్ సీజన్ సీఎం కప్ పోటీలలో పాల్గొననున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఉషా మెదక్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి పోచయ్య ఆకాంక్షించారు. జిల్లాస్థాయి ఉష్ము మార్షల్ ఆర్ట్స్ క్రీడ మాస్టర్లు నవీన్, రాజు, షాదుల్లా, మహేష్ గౌడ్, హరిప్రసాద్, నవనీత తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

మందమర్రి,ఫిబ్రవరి 11(విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికలలో భాగంగా మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపాలిటీలో ప్రశాంతంగా ముగిసాయి. ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం నుంచి ఓటర్లు బారులు తీరారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్,బిఆర్ఎస్,బిజెపి అభ్యర్థుల మధ్య గట్టి పోటీ నెలకొంది. ఇటీవల జరిగిన ప్రచారంలో బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి వంటి ప్రముఖ నాయకులు ప్రచారంలో పాల్గొని హోరాహోరీగా ప్రచారం నిర్వహించారు.బుధవారం సాయంత్రం 5 గంటల సమయంతో ముగియడంతో

బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించి భారీ భద్రతతో ఏర్పాటు చేయనున్నారు.ఈ నెల 13న మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

# అడవి పంది దాడిలో వృద్ధురాలికి తీవ్రగాయాలు



ఇచ్చోడ ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర) : అడవి పంది దాడిలో ఓ వృద్ధురాలు గాయపడిన ఘటన ఇచ్చోడ మండలంలో జరిగింది. సాల్యాదకు చెందిన ఇస్రుబాయి (78) బుధవారం చేనులోనికి వెళ్లిన సమయంలో అకస్మాత్తుగా అడవి పంది దాడి చేసింది. దీంతో ఆమె తీవ్రంగా గాయపడటంతో గట్టిగా అరిచింది. స్థానికులు గమనించి 108కు సమాచారం అందజేశారు. ఈఎంటీ అనిల్ ఆమెకు ప్రథమ చికిత్స అందజేసి రిమ్స్ కు తరలించారు. కుడి మోకాలకు గాయం కాగా కడుపులో పేగులు బయటకు వచ్చాయన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే



నారాయణఖేడ్ ఫిబ్రవరి 11 ( విజన్ ఆంధ్ర ) : నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నారాయణఖేడ్ పట్టణంలోని బాలికల పాఠశాలలో 9వ వార్డు లో కుటుంబ సమేతంగా వచి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.నారాయణఖేడ్, మున్సిపల్ ఎన్నికలు బుధవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రశాంతంగా జరిగాయి.ఇదే సందర్భంగా రెండవ వార్డులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్...

బోధన్, ఫిబ్రవరి 11(విజన్ ఆంధ్ర): బోధన్ పట్టణంలో కొన్ని చెదురు ముదురు ఘటన లు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా బుధవారం పట్టణ మున్సిపల్ లోని 69,417 ఓటర్లకు గాను 38వార్డులలో 111పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియ కొనసాగింది. ఉదయం 7గంటలకు మొదలైన ఓటింగ్ సాయంత్రం 5గంటలకు ముగిసింది. ఉదయం 9గంటల వరకు 14.24, 11గంటలకు 32.35, ఒంటి గంట వరకు 50.69, 3గంటల వరకు 61.77శాతం, 5గంటల వరకు 68.64పోలింగ్ శాతం నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

# బోధన్ లో దొంగ ఓటర్ల కలకలం




బోధన్, ఫిబ్రవరి 11(విజన్ ఆంధ్ర): బోధన్ పట్టణంలోని రాకాసిపేట్, గోశాల, శ్రీనివాస్ నగర్, శక్కర్ నగర్ ప్రాంతాలలో 17,18,27వార్డులలో వేరే వారికి సంబంధించిన పత్రాలను సృష్టించి ఓటు వేయడానికి ప్రయత్నించిన పదముడు మందిపై ఫోర్జరీ కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాలలో ఇతరుల పేర్లతో ఓటు వేయడానికి ప్రయత్నించిన 13మంది వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్ల గుర్తింపు కార్డులను తనిఖీ చేస్తున్న సమయంలో నిందితులు తప్పుడు గుర్తింపు పత్రాలతో ఓటు వేయడానికి ప్రయత్నించారు. అక్కడే ఉన్న పోలింగ్ ఏజెంట్లు, ఎన్నికల సిబ్బందికి అనుమానం వచ్చి వారిని విచారించగా వారు దొంగ ఓట్లు వేయడానికి వచ్చినట్లు తేలింది. దీంతో ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను సదరు వ్యక్తులపై ఎన్నికల నియమావళి ప్రకారం సంబంధిత చట్టాల కింద కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా ఇతరుల ఓటు వేయడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఓసిపి దుమ్ము దూళితో రోగాల బారిన పడుతున్నాం

- సేకరిస్తామని పిఎన్ పబ్లిష్ చేసి మోసం చేస్తారా
- లీజు ప్రతిపాదనకు ఒప్పుకునేది లేదు
- సేకరించి నష్టపరిహారం అందించాలని ఓసిపి ఆవరణలో ధర్నా చేపట్టిన భూనిర్వాసితులు

మల్హర్ ఫిబ్రవరి 10 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ఓసిపి మైన్ కు 500 మిట్లర్ల డేంజర్ జోన్లో ఉన్న నివాస గృహాలు బ్లాస్టింగ్ వల్ల వచ్చే దుమ్ము దూళితో రోగాల బారిన పడుతున్నామని తమ గృహాలను సేకరించి నష్టపరిహారం పునరావాస ప్యాకేజీ అందజేసి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని తాడిచెర్ల భూ నిర్వాసితులు ఓసిపి మైన్ ఆవరణలో మంగళవారం పెద్ద ఎత్తున ఆందోళన, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మైన్ ఆవరణలో కెటిపిపి కి వెళ్ళే బొగ్గు లారీలను అడ్డుకుని రోడ్డుమీద టెంట్ వేసి వంట వార్పు కార్యక్రమం చేపట్టారు. దశాబ్ద కాలంగా తమ గృహాలను సేకరించకుండా జెన్కో అధికారులు మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇళ్ల సేకరణకు టిఎస్ పేరుతో నంబర్స్ వేసి పిఎన్ పబ్లిష్ చేసి ఇప్పుడు లీజు పేరుతో మోసం చేసే కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా అనేక ధర్నాలు, నిరసనలు చేసిన జెన్కో అధికారులు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని నిర్వాసితులు మండిపడ్డారు. ఇటీవల కలెక్టర్ కార్యాలయంలో జరిగిన చర్చలో భాగంగా లీజు ప్రస్తావన తిసుకువచ్చరని, మీ భూముల క్రింద బొగ్గు నిక్షేపాలు లేవని జెన్కో అధికారులు అనడంతో నిర్వాసితుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. తమను పదేళ్లుగా మాయమాటలు చెప్పి తమ సారవంతమైన భూములు తీసుకుని ఇళ్లు కూడా సేకరిస్తామని 2008 లో ఏపి జెన్కో పేరుతో నంబర్లు వేసి మోసం చేయడమే కాకుండా మళ్ళీ 2022లో సర్వే చేసి పిఎన్ సైతం జారీ చేసి ఇప్పుడు మీ గృహాల కింద బొగ్గు నిక్షేపాలు లేవు అని లీజు ప్రాతిపాదిక అంశాన్ని లేవనెత్తడం జెన్కో అధికారుల మోసాన్ని తేటతెల్లం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించి పునరావాసం కల్పించి సురక్షిత ప్రాంతాలకు తరలించే వరకు ఆందోళన విరమించం అని భైఠాయించారు. విషయం తెలుసుకున్న కాటారం డిఎస్పి సూర్యనారాయణ సిఐ నాగార్జున రావు, కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్ లు ధర్నా జరుతున్న చోటుకు వచ్చి ఈనెల 20 వ తేదిన జెన్కో ఉన్నతాధికారులు, ఏఎమ్మార్ అధికారులతో సమావేశం ప్రక్రియ ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో నిర్వాసితులు ధర్నా కార్యక్రమాన్ని తాత్కాలికంగా విరమింపజేశారు. ఈ ధర్నా కార్యక్రమంతోనైన భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరమై న్యాయం జరుగుతుందో లేదో ఈ నెల 20 వరకు వేచి చుడాల్సిందే. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పి సూర్యనారాయణ, సిఐ నాగార్జున రావు, కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్, భూ నిర్వాసితులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 42,400 రూపాయల ఆర్థిక సహాయం

- మానవత్వంతో ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన జటప్రోలు కాంగ్రెస్ నాయకులు



కొల్లాపూర్ ఫిబ్రవరి 11 : (విజన్ ఆంధ్ర): నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం జట్టప్రోల్ గ్రామానికి చెందిన ఈదుల రమేష్ యాదవ్ అనే వ్యక్తి గతవారం క్రితం బ్రెస్ట్రోక్తో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ హైదరాబాదులో మృతి చెందాడు. బుధవారం అతని దశదిన కార్యక్రమం జటప్రోలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పద్మమ్మ కృష్ణయ్య కాంగ్రెస్ నాయకులు , మిత్రులు,పాల్గొని రమేష్ యాదవ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లను అర్పించారు. అలాగే రమేష్ కుటుంబానికి అండగా ఉంటామని కుటుంబ సభ్యులనుఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ తమ వంతుగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రమేష్ యాదవ్ కుటుంబానికి 42,400 రూపాయలను పోగుచేసి గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా ఆర్థిక సాయం అందించడం జరిగిందని వాళ్ళు అన్నారు.అలాగే ఆ కుటుంబానికి మేమందరం అండగా ఉంటామని , పిల్లల చదువు విషయం కుటుంబ స్థితి గతుల గురించి గ్రామ పెద్దలతో చర్చించి మంత్రి జూపల్లి దృష్టికి తీసుకెళ్తామని వాళ్లు కుటుంబ సభ్యులకు హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మమ్మ కృష్ణయ్య యువ నాయకులు అబుబాకర్, జమ్ములు రాముడు రఘు, నరేష్ , శివ, ఉషన్న,రామకృష్ణ మహబూబ్ బాషా, మిత్రబృందం, తదితరులు పాల్గొన్నారు.

# గంటల్లోనే బాలికల జాడ గుర్తించిన పోలీసులు

- అర్ధరాత్రి ఇంటి నుంచి వెళ్లిన ఇద్దరు బాలికలు విజయవాడ సమీపంలో సురక్షితంగా గుర్తింపు -- తల్లిదండ్రులకు అప్పగింత

జీడిమెట్ల, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): కుటుంబ సమస్యల నేపథ్యంలో అర్ధరాత్రి సమయంలో ఇంటి నుంచి బయటికి వెళ్లిన ఇద్దరు బాలికలను జీడిమెట్ల పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి గంటల్లోనే గుర్తించి సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో పాటు ఆర్టీసీ అధికారులతో సమన్వయం ఈ ఘటనలో కీలకంగా మారింది. పోలీసుల సమాచారం మేరకు... బుధవారం తెల్లవారుజామున సుమారు ఒంటిగంట ప్రాంతంలో ఇద్దరు బాలికలు తమ గృహం నుంచి తల్లిదండ్రులకు తెలియకుండా బయటకు వెళ్లారు. కొంతసేపటికి విషయం గమనించిన తల్లిదండ్రులు ఆందోళన చెందుతూ వెంటనే జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. బాలికలు వెళ్లిన దారులను గుర్తించేందుకు పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరా దృశ్యాలను సేకరించి నిశితంగా పరిశీలించారు. దర్యాప్తులో వారు ఆర్టీసీ బస్సులో ప్రయాణించినట్టు తేలడంతో, సంబంధిత బస్సు వివరాలను సేకరించి ఆర్టీసీ అధికారులతో సంప్రదింపులు జరిపారు. సమాచార ఆధారంగా విజయవాడ సమీప ప్రాంతంలో బాలికలను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని సురక్షితంగా తిరిగి జీడిమెట్లకు తీసుకొచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. బాలికలు క్షేమంగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ సందర్భంగా పోలీసులు తల్లిదండ్రులకు పిల్లలతో సానుకూల సంభాషణ కొనసాగించాలనీ, కుటుంబ సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. పిల్లలు ఇంటి నుంచి వెళ్లిపోవడం వంటి ఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అత్యల్ప సమయంలోనే స్పందించి బాలికలను సురక్షితంగా గుర్తించిన జీడిమెట్ల పోలీసుల చాకచక్యంపై స్థానికులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

# తొలిసారి ఓటు హక్కును వినియోగించుకున్న యువత

## - దూర ప్రాంతాల నుంచి వచ్చిన ఓటర్లు

నస్పూర్ ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో 60 డివిజన్ వార్డులలో పోలింగ్ జరిగింది. నస్పూర్ పరిధిలోని డివిజన్లో బుధవారం ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రశాంతంగా జరిగింది. ఆయా పోలింగ్ బూతులలో యువతి యువకులతో పాటు తొలిసారి ఓటు హక్కు ను దూర ప్రాంతాల నుండి వచ్చి ఉత్సాహంగా వినియోగించుకున్న యువతీ యువకులు ఉన్నారు. వృద్ధులు ఓపికతో ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ బూతులలో ఓటర్లకు వాటర్ ప్యాకింగ్ అందుబాటులో ఉంచారు. పోలీసు శాఖ ఎక్కడ అల్లర్లు జరగకుండా ప్రశాంతంగా జరిగే విధంగా చూశారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మూడవ డివిజన్ వార్డులో నూతనంగా ఓటు హక్కు వినియోగించుకున్న యువతి యువకులు గొలుసుల ప్రవళిక (22) నేను వరంగల్ కేయూ యూనివర్సిటీలో బీటెక్ చదువుతున్నాను. తొలిసారి ఓటు హక్కు వినియోగించడానికి వచ్చి ఓటు వేసినందుకు నాకు గర్వకారణంగా అన్నారు. మంచిర్యాల్ మున్సిపల్ కార్పొరేషన్ మూడవ డివిజన్ వార్డులో అల్లంకి తరుణ్ సాయి (21) నాసిక్ లోని సందీప్ యూనివర్సిటీ లో బీటెక్ చదువుతున్నాను. నేను తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటు వేసినందుకు పడుతున్నానన్నారు. మంచిర్యాల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ వార్డులో ఓటు హక్కు వినియోగించుకున్న



అంబాల భవ్యశ్రీ (23) హైదరాబాదులో బీటెక్ పూర్తి చేసి సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నాను. ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చి నేను తొలిసారి ఓటు వేసినందుకు గర్వంగా ఉందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఐదవ డివిజన్ వార్డులో మంద అంజలి డిగ్రీ పూర్తి చేసి తొలిసారిగా నిస్వార్థంగా ప్రజాస్వామ్య పద్ధతిగా ఓటు వేసినందుకు సంతోషంగా ఉందన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మూడవ డివిజన్ వార్డులోని కృష్ణ కాలనీకి చెందిన మందారపు రాజమౌళి (66) సింగరేణి రిటైర్మెంట్ కార్మికుడు ఓటు హక్కు కోసం కరీంనగర్ జిల్లా వీణవెంక మండలం శ్రీరాముల పేట నుండి వచ్చి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. తాను ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రతి ఎన్నికలలో ఎక్కడ ఉన్న వచ్చి ఓటు హక్కును సద్వినియోగపరచుకుంటున్నానని అన్నారు. సాయంత్రం ఐదు గంటల లోపు వచ్చిన ఓటర్ల అందరికీ ఓటు వేసే అవకాశం ఎన్నికల సిబ్బంది కల్పించింది.

# ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్

అలంపూర్ ఫిబ్రవరి 11(విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ జోగులాంబ గద్వాల జిల్లాలోని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు అయిజ, వడ్డేపల్లి మున్సిపాలిటీలలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు సిఐ టాటాబాబు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అయిజ పురపాలిక పరిధిలోని జెడ్పిహెచ్ఎస్ లో, శాంతినగర్ జెడ్పిహెచ్ఎస్ లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను బుధవారం సిఐ టాటాబాబు సందర్శించారు. పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించే ఎన్నికల , పోలీసు సిబ్బందికి సహకరించిన ఓటర్లకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆరోగ్యం పై విద్యార్థులకు అవగాహన సదస్సు

బల్మూర్ (అచ్చంపేట) ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): బల్మూర్ మండలం కొండనాగుల శ్రీ ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆధ్వర్యంలో తోడేళ్లగడ్డ, సీతారాంపురం గ్రామాల్లో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం 6వ రోజు భాగంగా బుధవారం విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అచంపేట డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డా. తారాసింగ్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా. కె. గోపాల్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రవి పరంగి గారి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో వైద్యులు విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, సమతుల్య పోషకాహారం, రక్తహీనత నివారణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలు, మానసిక ఆరోగ్య పరిరక్షణ వంటి ముఖ్య అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో యువత ముందుండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం శ్రీలత రమేష్, స్కూల్ హెడ్మాస్టర్ విష్ణు గ్రామ కార్యదర్శి యాదమ్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు బి. జాన్ బాబు డా. ఆర్. వెంకటయ్య అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్ లను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

నిర్మల్, ఫిబ్రవరి 11. ( విజన్ ఆంధ్ర ) : నిర్మల్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూత్ లను కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి, కూచాడి శ్రీహరి రావు, 16 వ వార్డు అభ్యర్థి ఉమెందర్ వార్డు ఇంచార్జ్ లక్ష్మణచంద మండల కాంగ్రెస్ అధ్యక్షుల ఒడ్నాల రాజేశ్వర్, శేఖర్ రెడ్డి, మల్లేష్, బొజ్జ అశోక్, వల్ల శ్రీను తదితరులతో కలిసి సందర్శించారు.

# ఏఎంఎస్ పాఠశాలలో ఘనంగా "ఈడు ఫెస్ట్ -- ఫెస్టివల్ ఆఫ్ నాలెడ్జ్"



## - విద్యార్థుల్లో సృజనాత్మకత, విజ్ఞానాసక్తి పెంపొందించడమే లక్ష్యం

## - ముఖ్య అతిథి కోలన్ హన్మంత్ రెడ్డి సందేశం

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం పరిధి పీపీ నగర్లో ఉన్న ఏ ఎం ఎస్ పాఠశాలలో "ఈడు ఫెస్ట్ -- ఫెస్టివల్ ఆఫ్ నాలెడ్జ్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరెస్పాండెంట్ సయెద్ ఇమ్రాన్ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థుల్లో సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచనలను పెంపొందించే ఇటువంటి జ్ఞానవర్ధక కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. విద్య అనేది భవిష్యత్తుకు బలమైన పునాది అని, విద్యార్థులు పోటీ ప్రపంచంలో రాణించాలంటే పాఠ్యాంశాలతో పాటు ఇలాంటి ఉత్సవాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు వివిధ విద్యా ప్రదర్శనలు, ప్రాజెక్టులు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. పాల్గొన్న ప్రతిభావంతులైన విద్యార్థులను ముఖ్య అతిథి అభినందించారు. ఈ కార్యక్రమంలో రషీద్, సిద్ధనోల సంజీవరెడ్డి, ఎండీ లాయక్, కోలన్ జీవన్ రెడ్డి, వారుగాని వాసు, అజయ్ శ్రీనివాస్ రావు తదితరులు, పాఠశాల యాజమాన్యం సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

# నేరేడుచర్ల మున్సిపాలిటీలో ముగిసిన పోలింగ్



## - 79.24% పోలింగ్ నమోదు

### - ఎన్నికల సరళిని పరిశీలించిన మంత్రి, ఉత్తం కుమార్ రెడ్డి

నేరేడుచర్ల ఫిబ్రవరి 11 విజన్ ఆంధ్ర: రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నాడు జరిగిన రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ లోని మొత్తం 15 వార్డులకు గాను 79.24 శాతం పోలింగ్ నమోదైనట్లు మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు తెలిపారు. 15 వార్డులలోని మొత్తం 13,746 మంది ఓటర్లకు గాను, 10,893 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 6,629 మంది పురుష ఓటర్లకు గాను 5,142 మంది పురుషులు, 7,116 మంది మహిళా ఓటర్లకు గాను 5750 మంది, ఇతరులు 01 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డులలో 7వ వార్డులో అత్యధికంగా 93.19% నమోదు అవ్వగా, అత్యల్పంగా 13వ వార్డులో 73.22% ఓటింగ్ నమోదయింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు తగు భద్రత ఏర్పాటు చేశారు. ఎన్నికల సరళిని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, ఉత్తం కుమార్ రెడ్డి పరిశీలించారు.

# ఘనంగా శ్రీ హరి హర క్షేత్రం బ్రహ్మోత్సవాలు



### ఆలయ ధర్మకర్త బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానంపై ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కోలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గండిమైసమ్మ సర్కిల్లో శ్రీ శ్రీ హరి హర క్షేత్రం దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త, మేడ్చల్-- మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న కోలన్ హన్మంత్ రెడ్డి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ప్రార్థించారు. ఆలయ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైసిగారి శ్రీనివాస్, బగిలి మాణిక్ రెడ్డి, పెద్ద ముత్యం రెడ్డి, చిన్న ముత్యం రెడ్డి, సిద్ధనోల సంజీవరెడ్డి, కావాలి గణేష్, బైరీ ప్రశాంత్ గౌడ్, పరుశురాం గౌడ్, కృష్ణమూర్తి, రంగారావు, బొట్ల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక హోమాలు, అర్చనలు, ధార్మిక కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తాయి.

# బాన్సువాడ లో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్......

### బాన్సువాడ మున్సిపల్ ఎన్నికల్లో 73.66% నమోదయింది......

బాన్సువాడ ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర). బాన్సువాడ లో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రశాంతంగా కొనసాగింది. బాన్సువాడ మున్సిపల్ లో 19 వార్డుల్లో బుధవారం ఉదయం 7.00 గంటలకు పోలింగ్ ప్రశాంతంగా ప్రారంభమయ్యింది. ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే ఓటర్లు చేరుకోవడం ప్రారంభించారు. ఉదయం 9.00 గంటల సమయానికి సగటున 9.49 శాతం పోలింగ్,11 గంటలకు 30.68,1 గంటలకు 50.51, 3 గంటలకు 64.43, 5 గంటలకు 73.66 శాతం నమోదయ్యింది. కాగా జిల్లా కలెక్టర్ బాన్సువాడ మున్సిపాలిటీ లో బాలికల హైస్కూల్, జూనియర్ కాలేజీ, సి యు పి ఎస్ స్కూల్, ఫారెస్ట్ కార్యాలయం, కొన బాన్సువాడ పాఠశాల, చమన్ పాఠశాల లో ఏర్పాటుచేసిన ఎన్నికల సరళిని పరిశీలించారు. హెల్ప్ డెస్క్ లు, మెడికల్ క్యాంపు, వీల్ చైర్ ఇతర అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా? అని తనిఖీ కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు ఎక్కడికక్కడ ఓటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ఫొటోలతో కూడిన ఓటరు స్లిప్పులను పంపిణీ చేయడం, బీ.ఎల్.ఓలతో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి ఓటర్లకు వారి ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంది అనే విషయాన్ని తెలియజేసేలా చర్యలు తీసుకోవడం తో ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటరు ఐ.డీ కార్డు లేని



పక్షంలో ఎన్నికల సంఘం ధృవీకరించిన 18 రకాల గుర్తింపు కార్డుల లో పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. నిర్ణీత సమయం లోపు క్యూ లైన్లలో నిలుచున్న వారికి కూడా ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఓటు వేసే అవకాశం కల్పించామని అన్నారు. ఈ నెల 13న ఉదయం 8.00 గంటల నుండి కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఓట్ల లెక్కింపును చేపట్టి ఫలితాలను వెల్లడించేలా విస్తృత చర్యలు చేపట్టామన్నారు. కౌంటింగ్ సందర్భంగా ఏ చిన్న తప్పిదానికి సైతం తావులేకుండా జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఓటింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను సీల్ చేసి, పోలీసు బందోబస్తు మధ్యన స్ట్రాంగ్ రూమ్ లకు తరలించారు.

# కుత్బుల్లాపూర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలపై కొరడా

### - జీడిమెట్ల సర్కిల్--55లో స్థల పరిశీలన...

### - శ్రీ దుర్గా ఎస్టేట్స్ సహా పలు ప్రాంతాల్లో నోటీసులు జారీ

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలపై అధికారులు కఠిన చర్యలకు శ్రీకారం చుట్టారు. జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం జీడిమెట్ల సర్కిల్--55 డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ , టౌన్ ప్లానింగ్ సిబ్బంది పలు ప్రాంతాల్లో విస్తృతంగా స్థల పరిశీలనలు చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీ దుర్గా ఎస్టేట్స్, రామకృష్ణ నగర్, చెరుకుపల్లి కాలనీ, జై శంకర్ విగ్రహం సమీపంలోని చింతల్ ప్రాంతాల్లో నిర్మాణ అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాలు, రోడ్లు, ప్రజా స్థలాలను ఆక్రమించిన దుకాణాలు, భవనాలపై దృష్టి సారించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను గుర్తించి సంబంధిత భవన, షాపు యజమానులకు అధికారిక నోటీసులు జారీ చేశారు. అనుమతులు లేకుండా లేదా మంజూరు చేసిన ప్లాన్‌కు భిన్నంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ప్రజా మార్గాలు, కాలువలు, పార్కింగ్ స్థలాలు తదితర ప్రాంతాల్లో ఆక్రమణలు కొనసాగితే వాటిని తొలగించేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మున్సిపల్ నిబంధనలను పాటిస్తూ నిర్మాణాలు చేపట్టాలని, అనుమతుల విషయంలో సందేహాలు ఉంటే టౌన్ ప్లానింగ్ విభాగాన్ని సంప్రదించాలని డిప్యూటీ కమిషనర్ సూచించారు. నగరాభివృద్ధి, ట్రాఫిక్ సౌలభ్యం, ప్రజల భద్రత దృష్ట్యా అక్రమ నిర్మాణాలపై నిరంతర చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు

# ఉపాధి కూలీలకు పలుగు, పారా పంపిణీ..

టేకులపల్లి విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 11 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలోని టేకులపల్లి పంచాయతీ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు పలుగు, పార, బొచ్చులు సర్పంచ్ బోడ బాలు నాయక్ చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. టేకులపల్లి గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కార్మికులలో 30 గ్రూపులకు 30 గడ్డ పారలు, 60 పారలు, 90 బొచ్చులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉప్పు దీప్తి, ఉప సర్పంచ్ వసంత, వార్డు సభ్యులు జీజ, సుజాత, రామకృష్ణ, కిరణ్, గణేష్, ఉషా, కోక, కోటేశ్వరరావు, బాబురావు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న అంబేద్కర్ యూత్ సభ్యులు

గజ్వేల్, 11 ఫిబ్రవరి 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా బుధవారం నాడు గజ్వేల్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తమ ఓటు హక్కును ఉత్సాహంగా వినియోగించుకున్నారు. పట్టణంలోని 1వ వార్డు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న సంఘం సభ్యులు క్యూలైన్లో నిలబడి తమ ఓటు వేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కుల, మత, వర్గ విభేదాలు లేకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడికి సమానంగా కల్పించిన అత్యంత శక్తివంతమైన ఆయుధం 'ఓటు హక్కు' అని వారు కొనియాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అనేది కేవలం హక్కు మాత్రమే కాదు, అది ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవడంలో ఓటు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. యువత రాజకీయ ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వచ్ఛందంగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ అభివృద్ధిని కాంక్షిస్తూ, రాజ్యాంగం కల్పించిన ఈ ఓటు హక్కును అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, తద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# జోనల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

## ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ వేగవంతం

### ఆక్రమణల తొలగింపు, ట్రేడ్ లైసెన్సుల పరిశీలనకు కఠిన ఆదేశాలు

కుత్బుల్లాపూర్ , ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): జీహెచ్ఎంసీ కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని జీడిమెట్ల సర్కిల్--55 లో జోనల్ కమిషనర్ ఆకస్మికంగా పర్యటించి పలు అభివృద్ధి, శానిటేషన్ కార్యక్రమాలను సమీక్షించారు. ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ అమలు విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన, శుభ్రత పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాద్మా నగర్ క్రాస్ రోడ్ వద్ద కొనసాగుతున్న శానిటేషన్ కార్యక్రమాలను పరిశీలిస్తూ, రోడ్లపై పేరుకుపోయిన చెత్త, మురుగును పూర్తిగా తొలగించాలని సూచించారు. అదే విధంగా అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణాలు, రహదారులను ఆక్రమించిన నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సూర్యనగర్, పాద్మా నగర్, చెరుకుపల్లి కాలనీ క్రాస్ రోడ్, రామకృష్ణ నగర్, తెలుతల్లి విగ్రహం పరిసరాలు, బ్యాంక్ కాలనీ, దుర్గ ఎస్టేట్స్, బీరప్ప నగర్ ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. నిర్మాణ వ్యర్థాలను రోడ్లపై వేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. వ్యాపార సంస్థల వద్ద ట్రేడ్ లైసెన్సుల పరిశీలన చేపట్టి, లైసెన్సులు లేని వ్యాపారాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా రోడ్లపై వ్యాపారం నిర్వహిస్తే సహించబోమని స్పష్టం చేశారు.పార్కుల నిర్వహణపై కూడా కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించారు. పార్కుల్లో శుభ్రత, పచ్చదనం, తాగునీటి సదుపాయాలు, పిల్లల ఆటపరికరాల స్థితిని పరిశీలించి లోపాలుంటే వెంటనే సరిచేయాలని సూచించారు. ప్రజలకు శుభ్రమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే లక్ష్యమని పేర్కొంటూ, శానిటేషన్, ఆక్రమణల నియంత్రణలో రాజీ ఉండదని జోనల్ కమిషనర్ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో జీడిమెట్ల సర్కిల్--55 డిప్యూటీ కమిషనర్, శానిటేషన్ సిబ్బంది, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌ను ముక్కలు చేసి పాలించాలనే కుట్ర

### - జీహెచ్ఎంసీ విభజన నిర్ణయం పనికిమాలిన చర్య

### - స్పెషల్ ఆఫీసర్ల పాలనతో ఎన్నికల ఆలస్యం చేస్తున్నారని ఆరోపణ

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ వివేకానంద్ తీవ్రంగా తప్పుబట్టారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రభుత్వ నిర్ణయాలపై ఘాటుగా విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బిఆర్ఎస్ ప్రభుత్వం పన్నెండు సంవత్సరాల పాటు ఎన్నికల ద్వారా ప్రజాస్వామ్య పద్ధతిలో పాలన సాగించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాలనలో వైఫల్యాలను దాచిపెట్టేందుకు హైదరాబాద్ నగరాన్ని కమిషనరేట్లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లుగా విభజిస్తూ ముక్కలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు తెలియకుండా రహస్యంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయన విమ ర్శించారు. స్పెషల్ ఆఫీసర్లను నియమించి ఎన్నికలను వాయిదా వేస్తూ రాచరిక పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదని తెలిపారు. జీహెచ్ఎంసీ ఎన్నికలను ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తూ హైదరాబాద్ నగరాన్ని దోచుకోవాలనే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రానికి గ్రేటర్ హైదరాబాద్ గుండెకాయ వంటిదని, అలాంటి నగరాన్ని విభజించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి పునరాలోచన చేసి కార్పొరేషన్ల అంశంపై సరైన నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి న్యాయపోరాటానికి సిద్ధమవుతామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హెచ్చరించారు

# నియోజకవర్గ దేవాలయాల ఆహ్వాన పత్రికలు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే

**- షాపూర్ నగర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఆలయ కమిటీ సభ్యులు వార్షికోత్సవాలు, జాతరలకు హాజరు కావాలని విజ్ఞప్తి**

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లు, కాలనీలకు చెందిన ఆలయ కమిటీ సభ్యులు తమ ప్రాంతాల్లో నిర్వహించనున్న దేవాలయాల వార్షికోత్సవాలు, జాతరలు తదితర శుభకార్యాల ఆహ్వాన పత్రికలను స్థానిక మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి అందజేశారు. షాపూర్ నగర్‌లోని ఆయన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తో పాటు ఆయన సోదరుడు, కంటెస్టెంట్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ కి కూడా ప్రత్యేకంగా ఆహ్వాన పత్రికలను అందజేశారు. దేవాలయ ఉత్సవాలు ఆధ్యాత్మికతను పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యతను బలోపేతం చేస్తాయని వారు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆలయ



కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, సమయం అనుకూలిస్తే కార్యక్రమాలకు హాజరై ఆశీర్వాదాలు పొందుతానని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో జరిగే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజానికి దిశానిర్దేశం చేస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పలు ఆలయ కమిటీ సభ్యులతో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## అలంపూర్ నియోజక వర్గంలో ప్రశాంతంగా మూడు మున్సిపల్ ఎన్నికల పోలింగ్

అలంపూర్ ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా అలంపూర్ నియోజక వర్గంలో బుధవారం జరిగిన మూడు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. గద్వాల జిల్లా అయిజ, అలంపూర్, వడ్డేపల్లి మున్సిపల్ పరిధిలో అన్ని వార్డులకు గాను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు మధ్య జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అయిజలో 20 వార్డులు, అలంపూర్ లో 10 వార్డులు, వడ్డేపల్లి లో 10 వార్డులో ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ ఐదు గంటలకు పూర్తయింది. అన్ని మున్సిపల్ పరిధిలో వార్డులకు గాను పోటీలో నిలబడిన అభ్యర్థులకు చెమటలు పట్టించేలా ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించు కున్నారని చెప్పుకోవచ్చు. బ్యాలెట్ బాక్స్ లో నిక్షిప్తమైన ఓట్లు ఈనెల 13న కౌంటింగ్ లో ఓటర్లు ఎవరికి పట్టం కట్టారో.. అనేది శుక్రవారం వెలువడే ఫలితాల్లో గెలుపోటములు బయటపడతాయి. అందులో ఓటర్లు ఎవరికి పట్టం కట్టి గెలిపించారో విజేతలు ఎవరు అనేది తేలిపోనుంది. అయిజ మున్సిపాలిటీ పరిధిలో 23016 మంది మొత్తం ఓటర్లు ఉండగా, 19492 మంది తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు. మొత్తం పోలింగ్ శాతం 84.69%, అలంపూర్ లో మొత్తం ఓటర్లు 8751 ఉండగా, 7104 మంది ఓటు హక్కును వినియోగించు కున్నారు. పోలింగ్ శాతం 81.18%, వడ్డేపల్లిలో మొత్తం ఓటర్లు 10604 ఉండగా 8935 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ శాతం 84.26% నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈనెల 13వ తేదీన ప్రభుత్వ కళాశాలలో కౌంటింగ్ ప్రక్రియ ఉంటుందని ఎన్నికల అధికారులు వెల్లడించారు.

## గద్వాలలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్

**- 65282 మంది ఓటర్లు ఉండగా**

**- ఓటు హక్కు వినియోగించుకున్న వారు 48679**

**- 74.57% పోలింగ్ శాతం నమోదు**

గద్వాల ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. గద్వాల పట్టణ పరిధిలో గల 37 వార్డులకు గాను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు మధ్య జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ ఐదు గంటలకు పూర్తయింది. ఈ మున్సిపల్ పరిధిలో 37 వార్డులకు గాను పోటీలో నిలబడిన అభ్యర్థులకు చెమటలు పట్టించేలా ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పుకోవచ్చు. బ్యాలెట్ బాక్స్ లో నిక్షిప్తమైన ఓట్లు ఈనెల 13న కౌంటింగ్ లో ఓటర్లు ఎవరికి పట్టం కట్టారో.. అనేది శుక్రవారం వెలువడే ఫలితాల్లో గెలుపోటములు బయటపడతాయి. అందులో ఓటర్లు ఎవరికి పట్టం కట్టి గెలిపించారో విజేతలు ఎవరు అనేది తేలిపోనుంది. ఈ మున్సిపల్ పరిధిలో 65282 మంది మొత్తం ఓటర్లు ఉండగా, 48679 మంది తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు. మొత్తం పోలింగ్ శాతం 74.57% నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈనెల 13వ తేదీన ప్రభుత్వ కళాశాలలో కౌంటింగ్ ప్రక్రియ ఉంటుందని ఎన్నికల అధికారులు వెల్లడించారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ శాసన సభ్యులు

గద్వాల ఫిబ్రవరి 11(విజన్ ఆంధ్ర): గద్వాల మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా 29వ వార్డు లో గద్వాల మాజీ శాసన సభ్యులు డికె. భరతసింహ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు .మున్సిపల్ ఎన్నికలో పట్టణంలోని ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మాజీ శాసన సభ్యులు డికె. భరతసింహ రెడ్డి కోరారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణపై హైకోర్టులో పిటిషన్

**- బౌరంపేట్ అసైన్ భూముల్లో ఆక్రమణ ఆరోపణలు**

**- అధికారులు స్పందించలేదని బీజేపీ నేత ఆకుల సతీష్ విమర్శ**

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బౌరంపేట్ సర్వే నంబర్లు 166/1, 166/3లో ఉన్న అసైన్ భూముల్లో అక్రమాలు జరుగుతున్నాయంటూ హైకోర్టును ఆశ్రయించిన పిటిషన్‌ను న్యాయస్థానం డిస్మిస్ చేసిన ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. బీజేపీ నాయకుడు ఆకుల సతీష్ తెలిపిన వివరాల ప్రకారం, రుద్ర/ జేఎన్ఎస్ కన్స్ట్రక్షన్ సంస్థ దాదాపు 10 ఎకరాల ప్రభుత్వ అసైన్ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా సీసీ రోడ్డు ఏర్పాటు చేసిందని ఆరోపించారు. ఈ అంశంపై రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన లభించలేదని పేర్కొన్నారు. దీంతో తమ తరఫున యువ న్యాయవాది కంబాలపల్లి శ్రావణ్ కుమార్ రెడ్డి హైకోర్టులో రిట్ పిటిషన్ (ఫ్రొ చీఫ్. 4125/ 2026) దాఖలు చేశారని తెలిపారు. పిటిషన్‌లో సంబంధిత ప్రభుత్వ శాఖలను పార్టీగా చేర్చినట్లు వెల్లడించారు. ప్రభుత్వ భూములు ప్రజా అవసరాలకు వినియోగించాల్సినవని, అవి ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలోకి వెళ్లకుండా కాపాడడం సామాజిక బాధ్యత అని ఆకుల సతీష్ అభిప్రాయపడ్డారు. అయితే, అసైన్ ల్యాండ్ ఓనర్లు లేదా సంబంధిత అధికారులు అధికారికంగా రోడ్డు ఆక్రమణపై ఫిర్యాదు చేయనప్పుడు పిటిషన్‌ను ఎందుకు పరిగణనలోకి తీసుకోవాలని హైకోర్టు ప్రశ్నించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో న్యాయస్థానం పిటిషన్‌ను డిస్మిస్ చేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, "ప్రభుత్వ అధికారులు తమ బాధ్యతలు నిర్వర్తించకపోతే, ప్రజా ప్రయోజనాల పరిరక్షణ కోసం న్యాయస్థానాలను ఆశ్రయించడంలో వెనుకాడబోమని" తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, ఈ ఆరోపణలపై రెవెన్యూ, మున్సిపల్ అధికారుల నుంచి అధికారిక స్పందన అందాల్సి ఉంది.

## ఉప్పల్‌లో బ్యాంక్ కేవైసీపై అవగాహన సదస్సు



అలంపూర్ ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం ఉప్పల్ గ్రామంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో కేవైసీ అప్డేట్, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ప్రతి వినియోగదారుడు కేవైసీ పూర్తి చేయాలని, సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉంటూ మోసాలను నివారించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, కౌన్సిలర్లు, గ్రామస్తులు పాల్గొని బ్యాంకింగ్ భద్రతపై అవగాహన పొందారు.

## కల్వకుర్తి పురపాలక ఎన్నికలు ప్రశాంతంగా ముగింపు

**- 80.80 శాతం పోలింగ్ నమోదు**

**- మహిళల ఓటింగ్ శాతం అధికం**

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 11 ఫిబ్రవరి 2026: కల్వకుర్తి పురపాలక సంఘ ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 26,023 మంది ఓటర్లలో 21,027 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో 80.80 శాతం పోలింగ్ నమోదు అయింది. వినియోగించుకున్న ఓటర్లలో పురుషులు 10,444 మంది కాగా, మహిళలు 10,583 మంది ఉన్నారు. మహిళల ఓటింగ్ శాతం పురుషుల కంటే కొద్దిగా అధికంగా నమోదు కావడం విశేషంగా నిలిచింది. పట్టణంలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ఎన్నికలు సజావుగా జరిగాయి. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని అధికారులు తెలిపారు.

## హుస్నాబాద్ పురపాలక సంఘ ఎన్నికల్లో 84.21శాతం ఓటింగ్ నమోదు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 11: తెలంగాణ పురపాలక సంఘ ఎన్నికల్లో భాగంగా బుధవారం రోజున జరిగిన సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పురపాలక సంఘ ఎన్నికల్లో 84. 21శాతం పోలింగ్ నమోదయ్యిందని హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి టి మల్లికార్జున్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ పురపాలక సంఘ పరిధిలో 20 వార్డులు ఉండగాఅన్ని వార్డుల్లో మొత్తం 40 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 20 వార్డులో గాను పురుషులు 9348 మహిళలు 9873, ఇతరులు 6ఉండగా మొత్తం 1927 ఓటర్లు ఉన్నారు. ఇందులో బుధవారం జరిగిన ఎన్నికల్లో హుస్నాబాద్ లోని మొత్తం 20 వార్డుల్లో పురుషులు 7916 మహిళలు 8272 ఇతరులు నాలుగు మొత్తం 16,192 పంది ఓటర్లు ఓటు వినియోగించుకున్నారు 84.21శాతంగా నమోదయిందన్నారు. అన్ని పోలిక్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని ఇక్కడ ఇలాంటి ఆహ్వానించనీయ సంఘటనలు జరగలేదని బ్యాలెట్ బాక్స్ లను హుస్నాబాద్ పట్టణంలోని పీఎం శ్రీ మోడల్ స్కూల్ కు తరలించిన్నట్లు తెలిపారు.

## పోతుగల్ ప్రభుత్వ పాఠశాల ప్లాటినం జూబ్లీ వేడుకలను విజయవంతం చేయాలి పూర్వ విద్యార్థులు తోట ధర్మేందర్ పిలుపు

విజన్ ఆంధ్ర,ముస్తాబాద్: రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో బుధవారం రోజున బస్టాండ్ ఆవరణలో ప్రభుత్వ పాఠశాల ప్లాటినం జూబ్లీ (75వ వార్షికోత్సవ) వేడుకలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పూర్వ విద్యార్థిగా ఉన్న తోట ధర్మేందర్ మాట్లాడుతూ, పోతుగల్ ప్రభుత్వ పాఠశాల 75వ వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 13వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పోతుగల్ ప్రభుత్వ పాఠశాల గ్రామానికి గర్వకారణమని, అనేక మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన చరిత్ర ఈ



పాఠశాలకుందని తెలిపారు. ప్లాటినం జూబ్లీ వేడుకలు ఐక్యతకు ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్‌ల విముక్తికి జీహెచ్ఎంసీ కఠిన చర్యలు

**- గాజులరామారం చౌరస్తా - సూరారం కట్ట మైసమ్మ మార్గంలో ఆక్రమణల తొలగింపు**

**- స్వచ్ఛందంగా తొలగించుకోకపోతే చట్టపరమైన చర్యలు తప్పవు: డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణ రెడ్డి**

కొంపల్లి, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, పాదచారుల రాకపోకలకు కలుగుతున్న అంతరాయాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ కొంపల్లి సర్కిల్--56 అధికారులు ఆక్రమణలపై దృష్టి సారించారు. బుధవారం గాజులరామారం చౌరస్తా నుండి సూరారం కట్ట మైసమ్మ దేవాలయం వరకు ప్రధాన రహదారిపై ఉన్న అనధికార నిర్మాణాలను తొలగించారు. ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణ రెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. ప్రధాన రహదారిపై ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తూ ఏర్పాటు చేసిన చిరు వ్యాపారాల షెడ్లు, పుష్‌కార్టులు, తాత్కాలిక కట్టడాలు, అనధికారంగా నిలిపిన వాహనాలను అధికారులు తొలగించారు. ఈ ఆక్రమణల వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో పాటు అత్యవసర వాహనాల రాకపోకలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అధికారులు పేర్కొన్నారు. స్థానిక ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిసింది. మిగిలిన ఆక్రమణలను సంబంధిత వ్యాపారులు స్వచ్ఛందంగా వెంటనే తొలగించుకోవాలని డిప్యూటీ కమిషనర్ సూచించారు. స్వయంగా తొలగించుకుంటే ఎలాంటి ఆర్థిక నష్టం లేకుండా ఉంటుందని, లేనిపక్షంలో జీహెచ్ఎంసీ చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. నగర సౌందర్యం, రహదారుల విస్తరణ, పాదచారుల భద్రత దృష్ట్యా ఫుట్‌పాత్‌లు పూర్తిగా ఖాళీగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఇటీవల నగరంలోని పలు ప్రాంతాల్లో కూడా ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.



ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, ప్రజల భద్రత, శుభ్రమైన నగర వాతావరణం లక్ష్యంగా దశలవారీగా ఆక్రమణల తొలగింపు కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు ఈ చర్యలను స్వాగతిస్తూ, ఫుట్‌పాత్‌లు శాశ్వతంగా ఆక్రమణల నుంచి విముక్తి పొందాలని కోరుతున్నారు.

## బస్తీ దవాఖాన ఏర్పాటు కోసం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌కు వినతి

**- ప్రజల ఆరోగ్య భద్రతే ప్రాధాన్యం**

**- త్వరలో చర్యలు తీసుకుంటామని హామీ**

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): 132--జీడిమెట్ల డివిజన్ పరిధిలోని పేట్ బషీరాబాద్ ప్రాంతంలో బస్తీ దవాఖాన ఏర్పాటు చేయాలని కోరుతూ గాజులరామారం డివిజన్ ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సమావేశం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగింది. కాలనీలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సమీపంలో బస్తీ దవాఖాన ఏర్పాటు చేస్తే స్థానికులకు మెరుగైన వైద్య సౌకర్యాలు లభిస్తాయని అసోసియేషన్ ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్రత తనకు అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. నగర పరిధిలో ప్రతి వాడలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎన్టీఆర్ నగర్ ప్రాంతంలో బస్తీ దవాఖాన ఏర్పాటు అంశాన్ని సానుకూలంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్



సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, జనరల్ సెక్రటరీ అబ్దుల్ రజాక్, సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మోహిన్, స్వామి గౌడ్, పుల్లారెడ్డి, రాజలింగం, అజమత్ బైగ్, అంజద్, కృష్ణ, శ్రీనివాస్ శెట్టి, అస్లాం తదితరులు పాల్గొన్నారు. అలాగే పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాం రెడ్డి, సీనియర్ నాయకులు అంజన్ గౌడ్, కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, సుంకరి చందు, శివా నాయక్, స్థానిక బస్తీ వాసులు హాజరయ్యారు.

## జనగామ జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**ఎమ్మెల్యే పల్లపోలీసుల మధ్య వాగ్వాదం**

జనగామ, ఫిబ్రవరి 11 ( విజన్ ఆంధ్ర): జనగామ జిల్లాలో జనగామ పట్టణంతోపాటు స్టేషన్ ఘన్పూర్ ఎన్నికలు జనగామ జిల్లాలో జనగామ పట్టణంతోపాటు స్టేషన్ ఘన్పూర్ చిన్న చిన్న సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిశాయి జనగామ పట్టణంలో 30 వార్డులకు గాను79.06 పోలింగ్ శాతం నమోదు కాగా స్టేషన్ ఘన్పూర్లో 18 వార్డులకు గాను84.47 శాతంగాను నమోదయ్యాయి ఎన్నికల్లో సహకరించిన అధికారులందరికీ జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అభినందనలు తెలిపారు. జనగామ పట్టణంలోని 22 వార్డులో కాంగ్రెస్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, నాయకుల మధ్య స్వల్ప వాగ్వివాదంచోటుచేసుకుంది. ఓటింగ్ నెపధ్యములో పదో వార్డు వద్ద కాంగ్రెస్ నాయకులు జమ్రద్ ఖాన్, వర్గం, పిల్లి శేఖర్, వర్గాలకు చెందిన కార్యకర్తలు పోలింగ్ కేంద్రం నిషేధాజ్ఞల వెలుపల ఓటర్ల విషయంలో జోక్యం చేసుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య మాట పెరిగి వివాదానికి దారితీసింది. అక్కడే బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది వారిని నిలువరించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు జమృత్ ఖాన్, 11వ వార్డు బిఆర్ఎస్ నాయకుడు పిల్లి శేఖర్, సంఘటన స్థలం వద్ద గట్టిగా అరవడంతో అదే సమయంలో అక్కడికి చేరుకున్న ఏసీపి పట్టణ సిఐ వ ఇరువర్గాలను అక్కడి నుండి చెదరగొట్టారు. దీంతో పరిస్థితి సద్దుమణిగింది. శాంతిభద్రతలకు ఎవరైనా ఆటగాం కల్పించాలని చూస్తే ఎవరిని ఉపేక్షించమని ఏసిపి హెచ్చరించారు. దీనితో పోలీసులతో పల్లా మాట్లాడుతూ నాకు పట్టణంలో ఓటు హక్కు ఉంది అయినప్పటికీ నాకు ఆటంకాలు కలిగిస్తున్నారు కొమ్మురు ప్రతాపరెడ్డి,కి తన తనయుడు ప్రశాంత్ రెడ్డి, కి ఇక్కడ ఓటు హక్కు కూడా లేదు మీరు ఎలా పర్మిషన్ ఇస్తారు అని పోలీసు వారితో ఎమ్మెల్యే పల్లె పల్లా రాజేశ్వర్ రెడ్డి వాగ్వా దానికి దిగడం జరిగింది, దానితో పోలీసు వారు ఎవరికి ఎటువంటి పర్మిషన్ ఇవ్వము అని సర్ది చెప్పి పంపివ్వడం జరిగింది. అయినప్పటికీ చిన్న చిన్న సంఘటనలు మినహా జనగామ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి.

## గాజులరామరం టీ-జంక్షన్‌లో ట్రాఫిక్ సమస్యలకు చెక్

**- మీడియన్ మార్పు, రోడ్డువెడల్పు**

**- చింతల్ వైపు ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు**

గాజులరామరం, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): గాజులరామరం టీ-జంక్షన్ వద్ద రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం దొరికింది. షాపూర్ నుండి చింతల్ వైపు అలాగే గాజులరామరం గ్రామం వైపు వెళ్లే రహదారి ఇరుకుగా ఉండటంతో వాహనాల రాకపోకలు తీవ్రంగా నెమ్మదించేవి. దీంతో తరచూ ట్రాఫిక్ జామ్‌లు, రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటుండేవి. ఈ సమస్యను గుర్తించిన సంబంధిత అధికారులు జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ నరసింహ ఆధ్వర్యంలో తక్షణ చర్యలు చేపట్టారు. జంక్షన్ మధ్యలో ఉన్న మీడియన్‌ను పక్కకు మార్చి, రహదారిని విస్తరించారు. దీంతో గాజులరామరం, చింతల్ వైపు వెళ్లే వాహనాలు సజావుగా ప్రయాణించేందుకు వీలుకల్పించారు. ముఖ్యంగా చింతల్ వైపు వెళ్లే వాహనాల కోసం ఉచిత ఎడమ (ఫ్రీ లెఫ్ట్) మార్గాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదేవిధంగా, రహదారి మధ్యలో ఏర్పడిన గుంతలను సిమెంట్‌తో పూడ్చి వాహనదారులకు సౌకర్యం కల్పించారు. గుంతల కారణంగా వాహనాలు అకస్మాత్తుగా బ్రేక్ వేయాల్సి రావడం వల్ల ప్రమాదాలకు దారి తీసే పరిస్థితి ఉండేది. ప్రస్తుతం చేపట్టిన మరమ్మతులతో రోడ్డు పరిస్థితి మెరుగుపడింది. స్థానికులు, వాహనదారులు ఈ చర్యలను స్వాగతిస్తూ, ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అధికారులు మరిన్ని చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సంబంధిత విభాగం సమన్వయంతో చేపట్టిన ఈ చర్యలు ప్రాంతంలో ట్రాఫిక్ సౌలభ్యాన్ని మెరుగుపరిచేలా ఉంటాయని అధికారులు తెలిపారు.

# యువనాయకుడి జన్మదిన వేళ సేవా కార్యక్రమం

**ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ చేతుల మీదుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటుపుస్తకాల పంపిణీ**

సూరారం, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): సూరారం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కోల శ్రీకాంత్ ముదిరాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూరారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటుపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు నోటుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువ నాయకులు జన్మదినాలను ఆడంబరాలకు కాకుండా సేవా కార్యక్రమాలకు వినియోగించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అందరూ తమవంతు సహకారం అందించాలని సూచించారు. అనంతరం కోల శ్రీకాంత్ ముదిరాజ్ స్వగృహంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే హాజరై కేక్ కట్ చేయించారు. ప్రజాసేవలో మరింత ముందుకు సాగుతూ డివిజన్ అభివృద్ధికి కృషి చేయాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, సూరారం డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు కోల రవీందర్ ముదిరాజ్, గుబ్బల లక్ష్మీనారాయణ, మక్సూద్ అలీ, ఎర్ర సాయికిరణ్ (బంటి) తదితరులు పాల్గొన్నారు.

# హైతాబాద్‌లో అండర్ డ్రైనేజీ పనులకు శ్రీకారం

**- టీజీఐసీ నిధులతో రూ.20 లక్షల అభివృద్ధి**

**- ముఖ్య అతిథిగా హాజరైన గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్**

షాబాద్: ఫిబ్రవరి 11: (విజన్ ఆంధ్ర): షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో టీజీఐసీ ద్వారా మంజూరైన రూ.20 లక్షల నిధులతో చేపట్టనున్న అండర్ డ్రైనేజీ పనులకు శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధే తమ లక్ష్యమని, హైతాబాద్‌లో పారిశుధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి దిశగా ఇది కీలక అడుగని అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ కర్రోళ్ల శాంతమ్మ యాదయ్య మాట్లాడుతూ...అండర్ డ్రైనేజీ నిర్మాణంతో వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు తగ్గి ప్రజలకు ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హీర్య, వార్డు సభ్యులు పులిగారి బుచ్చమ్మ, కావలి రవి, బుడిగారి సత్తయ్య, బుడిగారి లక్ష్మయ్య, మట్ట శేఖర్, ఎరుకల సతీష్ చంద్ర, అనిల్, బుడిగారి ఇస్తారయ్య, మాజీ సర్పంచ్ మహమ్మద్ ఖజామియా పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కరోళ్ల యాదయ్య, ఎండి జహంగీర్, కృష్ణ, శేఖర్, ప్రవీణ్, నరసింహ, మహమ్మద్ జానీ, కావలి సురేష్, పులిగారి రవి, కావలి శ్రీరాములు, ప్రశాంత్, హైదర్గూడం శ్రీనివాస్, ఎండి గౌస్, గౌస్ పాషా, కావలి కృష్ణ, బిక్షపతి, శేఖర్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో 77.44శాతం పోలింగ్ నమోదు

## -- కొన్ని వార్డులలో స్వల్ప ఘర్షణలు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): 2వ పట్టణ సాధారణ ఎన్నికల్లో భాగంగా బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికలు మిర్యాలగూడలో కొన్ని చెదురుమదురు సంఘటనలు మినహాయించి ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సరళి కొంత మందకొండిగా సాగింది. మధ్యాహ్నం తర్వాత ఓటర్లు ఒక్కసారిగా క్యూలైన్లోకి రావడంతో ఓటింగ్ శాతం పెరిగింది. ఎన్నికల ప్రక్రియను జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ పలు వారుధలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసారు. మిర్యాలగూడలో 48 వార్డులకు గాను మొత్తం 93,020 మంది ఓటర్లు ఉండగా 72,036. మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 77.44 శాతం ఓటింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 79.31 శాతం ఓటింగ్ నమోదు కాగా ఈ సారి ఓటింగ్ శాతం తగ్గడం గమనార్హం.

# బీఆర్ఎస్ -కాంగ్రెస్ వర్గీయుల మధ్య ఘర్షణ



మిర్యాలగూడ, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికలలో భాగంగా కొన్ని వార్డులలో స్వల్ప ఘర్షణలు జరగడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. 6 వార్డులో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొంతమంది ఆంధ్ర ఓటర్లను దొంగ ఓట్లు వేయించడానికి వచ్చారని ఆరోపిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళనలకు దిగారు. 20వ వార్డులో, 29వ వార్డులో పోలింగ్ ముగిసిన అనంతరం కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఘర్షణలు జరగడంతో పోలీసులు లాఠీచార్జ్ చేసారు. 32 వార్డులో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఉద్రిక్తలు చోటుచేసుకోగా పోలీసులు లాఠీచార్జీ చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. 8 వార్డులో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య స్వల్ప వివాదం చెలరేగడంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే అక్కడి నుండి చెదరగొట్టారు.

# పురపాలక సంఘ ఎన్నికల్లో భాగంగా తన ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి పొన్నం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 11: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక నవ భారత్ హైస్కూల్ లో పురపాలక సంఘ ఎన్నికల్లో భాగంగా బుధవారం రోజున బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తన కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామిక వ్యవస్థ లో ఓటు అనేది ఆయుధమని, పోలింగ్ రోజు ప్రతి ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 90 శాతం ఓటర్లు ఓటు వేస్తున్నారని, అర్బన్ ప్రాంతాల్లో అవగాహన తక్కువ ఉ ందన్నారు. 116 మున్సిపాలిటీ లు ,7 కార్పొరేషన్ లలో ప్రతి అర్బన్ ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్న అని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా ప్రతినిధులను ఏ విధంగా ఎన్నుకుంటున్నారో అర్బన్ ప్రాంతాల అభివృద్ధికి పట్టణ ఓటర్లు తమ విచక్షణతో ఓటు హక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడి ప్రజా ప్రతినిధినీ ఎక్కుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటు వేయకుంటే గ్రామీణ ప్రాంతాల్లో జీవించి ఉన్నట్లు కాదని నానుడి చెప్పారు. అర్బన్ లో అనేక పనులు ఉన్నప్పటికీ వెసులుబాటు చేసుకొని తమ ఓటు వినియోగించుకోవాలన్నారు. అర్బన్ ప్రాంతాల్లో ఓటు హక్కు



వినియోగించుకోండి ఇది ప్రజాస్వామ్యానికి నిదర్శనమన్నారు. సిద్ధార్థ హైస్కూల్లో ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని బుధవారం జరిగిన పురపాలక సంఘ ఎన్నికల్లో భాగంగా స్థానిక సిద్ధార్థ హై స్కూల్లో 14 వ వార్డులో జరుగుతున్న ఎన్నికల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు తన ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటర్లను కోరారు.

# మొగిలి గ్రామస్తుల సమస్య తీర్చిన మాజీ ఎమ్మెల్యే

**-రోడ్డు పనులకు రూ 3 లక్షల గ్రావెల్ మంజూరు**

తానూర్, ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర): తానూర్ నుండి మొగిలి వెళ్లే రహదారి అధ్వాన్నంగా మారి ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన ముధోల్ మాజీ శాసనసభ్యులు విఠల్ రెడ్డి స్పందించారు. ఈ సమస్యను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి సుమారు 3 లక్షల రూపాయల గ్రావెల్ నిధులను మంజూరు చేయించారు, గ్రామస్తులు రోడ్డు పనులను ఉత్సాహంగా ప్రారంభించారు,? నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రత్యేక చొరవ తీసుకున్న మాజీ ఎమ్మెల్యేకి మొగిలి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మొగిలి సర్పంచ్ ఉష – దర్శన్, ఉప సర్పంచ్ నితిన్ యాదవ్, మాజీ ఎంపిటిసి లచ్చన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భీమ్ రావు, లక్ష్మణ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, సాయి ప్రసాద్ యాదవ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


# మున్సిపల్ ఎన్నికలలో తమదైన పాత్ర వహించిన మండల నాయకులు

తరిగొప్పుల ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర)జనగామ పట్టణ కేంద్రలో ఈరోజు జరిగిన మున్సిపాలిటీ ఎలక్షన్స్ లో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాలమేరకు జనగామ మున్సిపల్ ఎలక్షన్ లో 20వ వార్డ్ ఇంచార్జి బాధ్యతలు తీసుకోని ఓటింగ్ సరళిని పర్యవేక్షించి బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునాకు కృషి చేసిన తరిగొప్పుల మండల అధ్యక్షులు పింగిలి జగన్ మోహన్ రెడ్డి తరిగొప్పుల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు కుర్రె మల్లయ్య యాదవ్ అధ్యక్షులు బొతలపర్రె సర్పంచ్ భూక్య రవి నాయక్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భూసా యాదగిరి యాదవ్, కేసిరెడ్డి సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి సుదీర్, పొగాకుల రవి గౌడ్, తాళ్లపెల్లి పోషయ్య, బోగం శ్రీనివాస్, జైపాల్ రెడ్డి,



తాళ్లపల్లి రాజేశ్వర్, అంకం రాజారామ్, ఉప్పలయ్య సుంకరి హరీష్, ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.






ESTD : 1999


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి వరంగల్ జిల్లా

గురువారం, ఫిబ్రవరి 12 - 2026

# పోలింగ్ ప్రశాంతం..!



-మునిసిపోల్స్‌లో త్రిముఖ పోటీ -కౌంటింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్‌లు - బ్యాలెట్ బాక్స్‌ల్లో అభ్యర్థుల భవితవ్యం

- ఉదయం నుంచే భారీ క్యూలైన్లు - మధ్యాహ్నం 1 గంటకే 50 శాతం పోలింగ్ - సాయంత్రం 5 దాటిన క్యూలైన్లో ఓటర్లు

పలు చోట్ల చెదురు ముదురు ఘటనలు - భూపాలపల్లి నగదు కలకలం

2లో

## ఓట్ల పండుగలో..

# పర్యావరణ చైతన్యం..!



-వరంగల్ కలెక్టర్ సత్యశారద- పురోత్సాహంలో హరిత కాంతి

- ఓటర్లకు కలెక్టర్ వినూత్న స్వాగతం-ఓటేసిన వారిని పెన్నులు రిస్టు బ్యాండ్ల పంపిణీ

3లో

## ఐదు మునిసిపాలిటీల్లో..

# సీపీ సుడిగాలి పర్యటన

-పోలింగ్ కేంద్రాల తనిఖీ

-బందోబస్తుపై అధికారులకు సూచనలు



4లో

# పోలింగ్ ప్రశాంతం

**ముని్సపోల్స్ లో త్రిముఖ పోటీ**
**కౌంటింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లు**
**బ్యాలెట్ బాక్స్ లో అభ్యర్థుల భవితవ్యం**
**ఉదయం నుంచే భారీ క్యూ లైన్లు**
**మధ్యాహ్నం 1 గంటకే 50శాతం పైగా పోలింగ్**
**సాయంత్రం 5 దాటినా క్యూలైన్ లోనే ఓటర్లు**
**పలుచోట్ల చెదురుముదురు ఘటనలు**
**భూపాలపల్లిలో నగదు కలకలం**



**వరంగల్/వర్ధన్నపేట.ఫిబ్రవరి11(విజన్ ఆంధ్ర):** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పలు ప్రాంతాల్లో చెదురుముదురు సంఘటనలు చోటుచేసుకున్నా పోలీసులు రంగప్రవేశం చేయడంతో పోలింగ్ కు ఎలాంటి అంతరాయం ఏర్పడలేదు. ఏడు కార్పొరేషన్లలోని 412 డివిజన్లు, 116 మున్సిపాలిటీల్లోని 2,569 వార్డుల్లో పోలింగ్ జరిగింది. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. ప్రస్తుతం క్యూలైన్లలో ఉన్న వారికి మాత్రమే అధికారులు ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నారు. ఉదయం మందకొడిగా సాగినా.. మధ్యాహ్నం తర్వాత ఓటు వేసేందుకు ప్రజలు పోలింగ్ బూత్ లకు పెద్దఎత్తున తరలివచ్చారు. దీంతో పోలింగ్ శాతం గతంలో కంటే అధికంగా నమోదైంది.

## అంతా వెబ్ కాస్టింగ్ లో..

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఒకటి రెండు చోట్ల చిన్న చిన్న ఘర్షణలు తప్ప ఓటింగ్ ప్రక్రియ మొత్తం ప్రశాంతంగానే జరుగింది. ఉదయం నుంచి కొనసాగుతున్న పోలింగ్ సరళిని 100 శాతం వెబ్ కాస్టింగ్ తో ఎన్నికల అధికారులు పరిశీలిస్తున్నారు. మధ్యాహ్నం మూడు గంటల వరకు 62.50 శాతం పోలింగ్ నమోదు అయింది. మున్సిపల్ కార్పొరేషన్లతో పోలిస్తే మున్సిపాలిటీలలో ఎక్కువ పోలింగ్ శాతం నమోదవుతుంది. కాగా సాయంత్రం 5గంటల వరకు క్యూలైన్లో ఉన్న ఓటర్లకు మాత్రమే ఓటు వేసే అవకాశం ఉంటుంది.

## నోట్ల కలకలం..

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో నోట్ల కట్టలు కలకలం రేపాయి. 22వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి అనుచరుడు డబ్బులు పంచేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. పోలీసులను గమనించిన వ్యక్తి డబ్బు కట్టలను అక్కడే విసిరేసి పరారయ్యాడు. వెంటనే స్పందించిన పోలీసులు సుమారు లక్ష రూపాయల నగదును స్వాధీనం చేసుకుని సంబంధిత వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఎన్నికల వేళ ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## 13న కౌంటింగ్..

కాగా శుక్రవారం ఉదయం 8గంటల నుంచి మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఆ రోజు సాయంత్రంలోపు ఎన్నికల ఫలితాలు కూడా వెలువడనున్నాయి. ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్లు అన్ని ఏర్పాట్లు



చేశారు.

## ఎక్కడెంత శాతం

ప్రతి మున్సిపాలిటీలో కూడా పోలింగ్ భారీగా నమోదైంది. వరంగల్ జిల్లాలో నర్సంపేట మున్సిపాలిటీలో 85.21, వర్ధన్నపేట మున్సిపాలిటీలో 86.23, జనగామలో 79.06, స్టేషన్ గణపురంలో 84.47, పరకాలలో 80.16, ములుగులో 80, 41, మహబూబాబాద్ లో 75.60, తొర్రూర్ లో 77.99, మరిపెడలో 85,36, డోర్నకల్ లో 81.88, కేసముద్రంలో 78.90 శాతం పోలింగ్ నమోదైంది. జనగామ, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి జిల్లాలోని మున్సిపాలిటీల్లో కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు పోలింగ్ కేంద్రాలను సందర్శించి క్షేత్రస్థాయిలో పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి బందోబస్తును పరిశీలించారు..

## - స్ట్రాంగ్ రూములకు

పోలింగ్ ముగియగానే సాయంత్రం ఐదు గంటల తర్వాత ఆయా మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాల నుంచి అధికారులు సిబ్బంది బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూములకు తరలించారు. ఈనెల 13న మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరగనుంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద అధికార యంత్రాంగం స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేసింది. బ్యాలెట్ బాక్స్ లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద పోలీసులు భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. పోలింగ్ ముగియడంతో అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్స్ లో. ఉండటం వల్ల సర్వతా కౌంటింగ్ పై ఉత్కంఠ చోటుచేసు కుంది.







## సైబర్ నేరాలపై అవగాహనతో ఉండాలి

### -నల్లబెల్లి సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్



**వర్ధన్నపేట, ఫిబ్రవరి 11 ( విజన్ ఆంధ్ర ) :** వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్కి అనిత -శ్రీకాంత్ మరియు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సౌజన్య పాల్గొని ప్రజలకు ఈ కేవైసీ పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేస్తూ సైబర్ నేరగల పట్ల అవగాహనతో మెలగాలని ఎలాంటి ఓటీపీలు ఎవరికి చేరు చేయకూడదని తెలియజేశారు అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఇన్సూరెన్స్ గురించి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేకల దేవేందర్, ఆర్థిక అక్షరాస్యత కోఆర్డినేటర్ రాజేశ్వరి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ

**వరంగల్ ఫిబ్రవరి 11 ( విజన్ ఆంధ్ర ) :**హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బుధవారం నిరుపేదలకు చేయూత అందిస్తున్న పథకాలు కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ 159 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంతన్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు ఎల్లప్పుడూ సాయం చేస్తుందని అతి త్వరలో డబుల్ బెడ్ రూమ్ లను నిరుపేదలకు అందిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు విజయ శ్రీ సయ్యద్ రజాలి పాటు కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న జక్కుల రవీందర్ యాదవ్ పోతుల శ్రీమన్ మాజీ కార్పొరేటర్ నాగరాజ్ అంబేద్కర్ రాజు అస్మా థైసిన్ క్రాంతి భరత్ పోగుల రాకేష్ శ్రీనివాస్ పాల్గొన్నారు

# ఓట్ల పండుగలో పర్యావరణ చైతన్యం

కలెక్టర్ డాక్టర్ సత్య శారద

పురోత్సవంలో 'హరిత' కాంతి

ఓటర్లకు జిల్లా కలెక్టర్ వినూత్న స్వాగతం

ఓటేసిన వారికి పెన్నులు, రిస్ట్ బ్యాండ్ల పంపిణీ





**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి11(విజన్ ఆంధ్ర) :** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను కేవలం ఓటింగ్ కింద మాత్రమే చూడకుండా, ఒక పచ్చని పండుగలా మార్చేందుకు వరంగల్ జిల్లా యంత్రాంగం సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది. ఓటర్లలో పర్యావరణ స్పృహ పెంచుతూనే, పోలింగ్ శాతాన్ని పెంచడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన హరిత, పర్యావరణ హిత పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం స్వయంగా సందర్శించి పరిశీలించారు. వర్ధన్నపేట ఫిరంగిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన హరిత పోలింగ్ కేంద్రం పచ్చదనం, పరిశుభ్రతతో ఓటర్లకు ఆహ్లాదాన్ని పంచింది. ప్లాస్టిక్ రీసైక్లింగ్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్పై ఏర్పాటు చేసిన అవగాహన బోర్డులు ఓటర్లను ఆలోచింపజేశాయి. ఓటు హక్కు వినియోగించుకున్న ప్రతి ఓటరికి కలెక్టర్ స్వయంగా పెన్, "ఓటు" రిస్ట్ బ్యాండ్ అందజేసి అభినందించారు. సెల్ఫీ పాయింట్ల వద్ద ఓటర్లు ఉత్సాహంగా ఫోటోలు దిగారు. వర్ధన్నపేట పట్టణంలోని ఫిరంగిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన హరిత పోలింగ్ కేంద్రం పచ్చదనం, పరిశుభ్రత, పర్యావరణహిత అలంకరణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్లాస్టిక్ రీసైక్లింగ్ అంశంతో రూపొందించిన ప్రత్యేక స్టేషన్లో అవగాహన బోర్డులు, సందేశాలు ఓటర్లను ఆలోచింపజేశాయి. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా చాటి చెప్పాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. "ఓటు హక్కు కేవలం అధికారం మాత్రమే కాదు, మన భవిష్యత్తు పట్ల మన బాధ్యత. పోలింగ్ ప్రక్రియను మరింత ఆహ్లాదకరంగా మార్చడం ద్వారా ఓటింగ్ శాతాన్ని పెంచవచ్చని భావిస్తున్నాం," అని పేర్కొన్నారు. ఈ వినూత్న ప్రయత్నం పట్ల ఓటర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, ఆర్డీవోలు సుమా, ఉమారాణి, జిల్లా నోడల్ అధికారులు భాగ్యలక్ష్మి, పుష్పలత, తహశీల్దార్లు విజయ్, రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లాలో ప్రశాంతంగా మున్సిపాలిటీ ఎన్నికలు

నర్సంపేట మున్సిపాలిటీలో పోలింగ్ 85.21 శాతం

వర్ధన్నపేట మున్సిపాలిటీలో పోలింగ్ 86.23 శాతంగా నమోదు

వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద


**వరంగల్ / వర్ధన్నపేట ఫిబ్రవరి 11 ( విజన్ ఆంధ్ర )** :వరంగల్ జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాలిటీలలో బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.నర్సంపేట మున్సిపాలిటీలోని 30 వార్డులకు సంబంధించిన 60 పోలింగ్ కేంద్రాలలో 85.21 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 40,968 మంది ఓటర్లలో 34,908 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు.
వర్ధన్నపేట మున్సిపాలిటీలోని 12 వార్డుల పరిధిలో ఉన్న 20 పోలింగ్ కేంద్రాలలో 86.23 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 10,526 మంది ఓటర్లలో 9,077 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని వెల్లడించారు.రెండు మున్సిపాలిటీలలోని మొత్తం 80 పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి వెబ్కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించినట్లు తెలిపారు. గుర్తించిన ఆరు సమస్యాత్మక పోలింగ్ ప్రాంతాలలో ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు 17 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించినట్లు చెప్పారు.పోలింగ్ ముగిసిన అనంతరం నర్సంపేట మున్సిపాలిటీకి చెందిన బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని కట్టుదిట్టమైన పోలీసు భద్రత మధ్య నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్కు తరలించారు. అదేవిధంగా వర్ధన్నపేట మున్సిపాలిటీకి చెందిన బ్యాలెట్ బాక్సులు మరియు పోలింగ్ సామగ్రిని సంబంధిత వర్ధన్నపేట మునిసిపల్ కార్యాలయంలోని స్ట్రాంగ్ రూమ్కు భద్రతా ఏర్పాట్ల నడుమ సురక్షితంగా చేర్చినట్లు తెలిపారు.
ఎన్నికల నిర్వహణలో సహకరించిన ఎన్నికల సిబ్బంది, పోలీసు శాఖ, అధికారులు మరియు ముఖ్యంగా ప్రజాస్వామ్య పండుగలో భాగస్వాములైన ఓటర్లకు జిల్లా ఎన్నికల అధికారి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసేలా అధిక శాతం పోలింగ్ నమోదు కావడం సంతోషకరమని కలెక్టర్ పేర్కొన్నారు.
వరంగల్ జిల్లాలోని రెండు మున్సిపాలిటీలైన నర్సంపేట, వర్ధన్నపేటలలో జరిగిన ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. నర్సంపేట మున్సిపాలిటీకి సంబంధించి 30 వార్డులు ఉండగా 60 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ 85.21 శాతం, అదేవిధంగా వర్ధన్నపేట మున్సిపాలిటీకి 86.23 పోలింగ్ శాతం నమోదైనట్లు వెల్లడించారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో మొత్తం ఓటర్లు 40968 మంది ఉండగా 34908 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. అదేవిధంగా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 12 వార్డులలో 20 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఇక్కడ 10526 మంది ఓటర్లు ఉండగా ఎన్నికలలో 9077 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారని పేర్కొన్నారు. రెండు మున్సిపాలిటీల లోని మొత్తం 80 పోలింగ్ కేంద్రాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసి కలెక్టరేట్ నుండి పోలింగ్ ప్రక్రియ ను వెబ్ కాస్టింగ్ ద్వారా నిశితంగా పరిశీలించారు. ఆరు సమస్యాత్మక పోలింగ్ లొకేషన్లలో పోలింగ్ ప్రశాంతంగా సాగేందుకు 17మంది సూక్ష్మ పరిశీలకులను నియమించినట్లు తెలిపారు. నర్సంపేట మున్సిపాలిటీ వార్డులలో పోలింగ్ నిర్వహణ అనంతరం బ్యాలెట్ బాక్సులను, పోలింగ్ సామగ్రి ని నర్సంపేటలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ కు తరలించారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ కు బ్యాలెట్ బాక్స్ లు, పోలింగ్ సామగ్రి ని పోలింగ్ కేంద్రాలకు నుండి పోలీస్ భద్రత మధ్య తరలించారు.

## వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్



### ప్రక్రియపై నిశిత పర్యవేక్షణ : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సత్య శారద

**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి11(విజన్ ఆంధ్ర) :** మునిసిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్కాస్టింగ్ కంట్రోల్ రూమ్ నుంచి జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేట పట్టణాల్లో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద నిశితంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేటలలో ఏర్పాటు చేసిన మొత్తం 80 పోలింగ్ కేంద్రాల కార్యకలాపాలను, పోలింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కార్యాలయం తో పాటు రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం కూడా నేరుగా వెబ్కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండేలా సాంకేతిక సదుపాయాలను సమర్థవంతంగా వినియోగిస్తున్నామని వెల్లడించారు.ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు భద్రతా ఏర్పాట్లు, మౌలిక వసతులు, సిబ్బంది నియామకం తదితర అంశాల్లో పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పెళ్లి పందిరిలా పోలింగ్ కేంద్రం

### వరంగల్ పోలీస్ కమిషనర్ ఫిదా

### 'హరిత పోలింగ్ కేంద్రం' అలంకరణపై ప్రశంసలు

### అధికారులతో కలిసి ఫొటోలు దిగిన సీపీ

**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి11(విజన్ ఆంధ్ర) :** వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల బందోబస్తు పర్యవేక్షణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ కు ఒక అరుదైన అనుభవం ఎదురైంది. వర్ధన్నపేట



మున్సిపాలిటీ పరిధిలో పర్యావరణ హితంగా ఏర్పాటు చేసిన 'హరిత పోలింగ్ కేంద్రం' కమిషనర్ ను ఎంతగానో ఆకర్షించింది. సాధారణ పోలింగ్ కేంద్రాలకు భిన్నంగా, పచ్చని తోరణాలు, పూల మొక్కలు, రంగురంగుల అలంకరణలతో ముస్తాబైన ఈ కేంద్రాన్ని చూసి సీపీ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. "ఈ పోలింగ్ కేంద్రం చూస్తుంటే ఏదో పెళ్లి పందిరిలా ఎంతో ఆహ్లాదకరంగా ఉందంటూ" ఆయన అధికారులతో తన ఆనందాన్ని పంచుకున్నారు. ఓటర్లకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో చేసిన ఈ ఏర్పాటును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ హరిత కేంద్రం వద్ద ఉన్న ప్రత్యేకతను చూసి ముగ్ధులైన కమిషనర్, అక్కడ ఉన్న ఇతర పోలీస్ అధికారులతో కలిసి ఫోటోలు దిగారు. ఓటర్లను ఆకర్షించేలా ఇటువంటి వినూత్న ప్రయత్నాలు చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో సీపీ వెంట ట్రైనీ ఐపీఎస్ మనీషా నెహ్రా, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాల తనిఖీ

### బందోబస్తుపై అధికారులకు సూచనలు

**వరంగల్/వర్ధన్నపేట ఫిబ్రవరి11(విజన్ ఆంధ్ర) :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో బుధవారం జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సనీప్రీత్ సింగ్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా భద్రతా ఏర్పాట్లను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. సీపీ సన్ ప్రీత్ సింగ్ వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని రెండు పోలింగ్ కేంద్రాలతో పాటు, స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీలోని రెండు కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ జరుగుతున్న తీరును, ఓటర్ల క్యూ లైన్లను పరిశీలించి, భద్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్ల ఇన్చార్జ్లుగా ఉన్న అధికారులకు సిపి పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద అనవసర జనం గుమిగూడకుండా చూడాలని ఆదేశించారు. సమస్యాత్మక కేంద్రాల వద్ద అదనపు బలగాలతో నిరంతరం నిఘా ఉంచాలన్నారు. ఓటర్లు నిర్భయంగా ఓటు వేసేలా కట్టుదిట్టమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. కమిషనర్ వెంట ట్రైనీ ఐపీఎస్ మనీషా నెహ్రా, ఏసీపీలు నర్సయ్య, భీం శర్మ, పలువురు ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అమ్మకు అక్షరమాల

**సంగెం ఫిబ్రవరి 11 విజన్ ఆంధ్ర :** గీసుగొండ మండలంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిరక్షరాశులయిన మహిళా సంఘాల సభ్యులకు అమ్మకు అక్షరమాల అనే కార్యక్రమంలో భాగంగా గ్రామ సంఘాల వివోఏలు, గ్రామ సంఘాల ప్రతినిధులు, గ్రామాలలో వాలంటీర్ల ను సమన్వయం చేస్తూ కమ్యూనిటీ కోఆర్డినేటర్లు అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని అమలు చేయడం లో కృషి చేస్తున్నారు, ఈ సందర్భంగా క్షేత్ర పర్యటనలో భాగంగా అడల్ట్ ఎడ్యుకేషన్ ఉమ్మడి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ పి రమేష్ రెడ్డి కొనయమాకుల, మరియాపురం, గ్రామాలను సందర్శించి అమ్మకు అక్షరమాల అమలు కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరిగింది, అభ్యాసకులతో, సహకరిస్తున్న వాలంటీర్లు, గ్రామ సంఘం ప్రతినిధులు, సీసీలతో, మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ అమ్మకు అక్షరమాల కార్యక్రమంలో బొమ్మలను గుర్తుపట్టడం ద్వారా అక్షరాలను గుర్తుంచుకునే విధానంలో భాగంగా పాఠ్యపుస్తకాన్ని రూపకల్పన చేయడం జరిగిందని అక్షరాలను అంకెలను ఎటువంటి పలుక బల్పం లేకుండానే వయోజనులకు సులభంగా బొమ్మలను గుర్తుపట్టి అక్షరాలను అంకెలను నేర్చుకోవడం జరుగుతుందని, 90 రోజులలో అభ్యాసకులు పూర్తిగా రాయడం చదవడం ఈ పాఠ్యాంశాల ద్వారా నేర్చుకుంటారని, దీనికి సెర్ప్ సిబ్బంది ఏపీఎం,సీసీల సహకారంతో వాలంటీర్లను అభ్యాసకులను గుర్తించడం జరిగిందని ప్రతి గ్రామ సంఘంలో 60 మందిని గుర్తించి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దీని ద్వారా నిరక్షరాస్య మహిళలందరూ అక్షరాభ్యాసం చేయడం కుదురుతుందని అడల్ట్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ రమేష్ గారు తెలియజేశారు. అనంతరం మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ మాట్లాడుతూ మండలంలో పలు గ్రామాల్లో ప్రగతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో గ్రామ సంఘ ప్రతినిధులు, వాలంటీర్లు సంఘాలలోని నిరక్షరాశు



లకు అమ్మకు అక్షరమాల అనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమం ద్వారా మరిన్ని అద్భుత ఫలితాలు రావడానికి ప్రతి ఇంట్లో ఉన్న విద్యార్థి విద్యార్థినులు చదువురాని తమ తల్లిదండ్రులకు స్వయంగా అమ్మకు అక్షరమాల పాఠ్యాంశాల వారి తల్లిదండ్రులకు నేర్పించడం ద్వారా అనుకున్న లక్ష్యాన్ని తొందరగా నెరవేర్చుకోవచ్చని, దీనికోసం మండలంలో స్నేహ సంఘ పిల్లలు మరియు చదువుకున్న వారందరూ చదువురాని తమ తమ తల్లిదండ్రులకు ఈ పాఠ్యాంశాల ద్వారా చదువు నేర్పడానికి వాలంటీర్ గా పేరు నమోదు చేసుకొని సీఈఓ శ్రీమతి దివ్య దేవరాజన్ , మరియు జిల్లా సీఈవో, డి ఆర్ డి ఓ రామ్ రెడ్డి , జిల్లాలో ప్రతిష్టాత్మకంగా అమలుకు ఎంతగానో కృషి చేస్తున్నారని, ఒక పైలెట్ ప్రాజెక్టుగా మహిళా సంఘ సభ్యులందరికీ అక్షరాలను నేర్పించడం ద్వారా మరో అద్భుత విజయాన్ని గీసుకొండ నుండి అందించడానికి గ్రామ సంఘం జశ్ఞు లు, వివో ప్రతినిధులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు దీక్షతో పని చేయాల్సిన అవసరం ఉన్నదని ఏపిఎం ఈశ్వర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు సురేశ్ నర్సయ్య,శ్రీలత సమైక్య ఓబి కొమ్మలలో రాధిక, గీసుకొండ లో శారద, కొనయమాకులలో శిల్ప, వివిధ గ్రామాలలో వివోఏలు కిరణ్, సాంబరాజు, జ్యోతి, సరస్వతి, రమ, మరియు వివిధ గ్రామాలలో అభ్యాసకులు పాల్గొన్నారు.

## చెస్ నెట్వర్క్ ఆధ్వర్యశీ లో...చెస్ బోర్డుల పంపిణి





**పర్వతగిరి, ఫిబ్రవరి 11 ( విజన్ ఆంధ్ర ) :** చెస్ నెట్వర్క్ గ్లోబల్ కార్యక్రమ ఫౌండర్ మరియు ఆర్గనైజర్ కొదా టి సుధీర్ కెనడ ప్రతిమ ఫౌండేషన్, డాక్టర్ హరిణి బోయినపల్లి ఆధ్వర్య లో చెస్ బోర్డ్స్ పంపిణి చేశారు. ముఖ్యఅతిథిగా డాక్టర్. హరిణి బోయినపల్లి మాట్లాడుతా చదరంగం ఆరోగ్యకరమైన ఆట అని, సరైన నిర్ణయాలు తీసుకోవడం లాంటి మెలకువలను ఈ ఆట నేర్పుతుందని, క్రమశిక్షణను కూడా పెంచుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు కూడా క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎన్నారైలు చేస్తున్న కృషిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు.కొదాటి సుధీర్ మాట్లాడుతా ఈరోజుల్లో చాలామంది పిల్లలు హానికరమైన సెల్,డిజిటల్ ఆకర్షణలకు బానిసలు అవుతున్న క్రమంలో చెస్ ఆట పట్ల ఆసక్తిని పెంపొందింప చేసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థుల లో ఆలోచన, మెలకువలు పెంచాలని పేర్కొన్నానరు, తదితరులు చెస్ ఆట ప్రాధాన్యత పై అవగాహన కల్పించినారు,మండల విద్యాశాఖ అధికారి బిక్షపతి అధ్యక్షత జరిగిన కార్యక్రమలో జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కె నవీన్ కుమార్, ఏనుగల్లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గాయపు లింగారెడ్డి, పాక రమేష్ బాబు,వివిధ పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు ,వెనిశెట్టి రాజన్న,, డాక్టర్ ఏ విజయ్ కుమార్ రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ , గంప అశోక్ కుమార్ రీటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి, పాల్గొన్నారు ప్రతి 20 విద్యార్థులకు ఒక్కొక్క చెస్ బోర్డు చొప్పున 300 చెస్ బోర్డు, కాయిన్స్,, ట్రైనింగ్ బుక్ అందచేశారు పర్వతగిరి మండల లో ని అన్ని యాజమాన్య పాఠశాలలు, కళాశాల ల కు అందచేశారు

## ఏనుగల్లు బిఆర్ఎస్ పార్టీ సేవాసమితి ఆధ్వర్యంలో...
## మరణించిన కుటుంబ సభ్యులకు ఆర్థికసహాయం




**పర్వతగిరి, ఫిబ్రవరి 11 ( విజన్ ఆంధ్ర ) :** పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామంలో గత వారం రోజుల క్రితం మరణించిన కీ. శే. కానిగంటి మల్లీకాంబ  కుటుంబ సభ్యులను మరియు మాసాని శాంతమ్మ  కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని చెప్పి వారికి 50 కిలోల బియ్యం మరియు 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు.

ఈ కార్యక్రమంలో ఏనుగల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాసాని వెంకట్ , శీలం నాగరాజ్ , పిఏసిఎస్ మాజీ చైర్మన్ గంధం బాలరాజు, మాజీ ఎంపిటిసి డాక్టర్ లింగమూర్తి , ఆత్మ డైరెక్టర్ బుక్క కుమార్ స్వామి , మాజీ ఉప సర్పంచ్ లు గుండారపు సతీష్ రావు , పెండ్లి రమేష్ , వార్డు సభ్యులు , మాసాని పూల -కుమారస్వామి, సృజన- సంతోష్  ,నాగెల్లి యకయ్య , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తక్కలపల్లి సంపత్ రావు,కానుగంటి వీరేశం,మొద్దు సుధాకర్, ఎర్రబెల్లి సురేందర్ రావు,, దుడ్డు మహేందర్ , కొత్తపల్లి నాగరాజు , నల్లపు అనిల్ ,నల్లపు అశోక్  ఎర్రనాగుల రాజు, మాసాని రమేష్ , మాసాని ఎల్లయ్య , మహమ్మద్ రహీం గారు, హబీబ్ , శంషుద్దీన్ , కీసర రవి , పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు


---

## ఓటర్లలో పర్యావరణ చైతన్యం కల్పించేందుకు ప్రత్యేక పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### ఓటు హక్కు వినియోగం... పర్యావరణ పరిరక్షణకు సంకల్పం

### ప్రజాస్వామ్య పండుగకు పచ్చని అలంకారం

**వరంగల్ /వర్ధన్నపేట,ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర ) :** మునిసిపల్ ఎన్నికలను ప్రజాస్వామ్యానికి పచ్చని పండుగగా మార్చాలనే లక్ష్యంతో వరంగల్ జిల్లా పరిపాలన వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. పోలింగ్ శాతాన్ని పెంచడం తో పాటు ఓటర్లలో పర్యావరణ చైతన్యం కల్పించేందుకు ఏర్పాటు చేసిన హరిత, పర్యావరణ హిత పోలింగ్ స్టేషన్లను బుధవారం  వర్ధన్నపేట పట్టణంలోని ఫిరంగి గడ్డ ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పర్యావరణ హిత ఇకో ఫ్రెండ్లీ వేస్ట్ టు వెల్త్ పోలింగ్ కేంద్రం పట్టణాలలో కలెక్టర్ స్వయంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు చేరువ చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై బాధ్యతను పెంపొందించేందుకు హరిత పోలింగ్ కేంద్రాలు, ప్లాస్టిక్ రీసైక్లింగ్ విధానం, సాలిడ్ వెస్ట్ మేనేజ్‌మెంట్, శానిటేషన్ అంశాలతో ప్రత్యేక పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వర్ధన్నపేట పట్టణంలోని ఫిరంగిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన హరిత పోలింగ్ కేంద్రం పచ్చదనం, పరిశుభ్రత, పర్యావరణహిత అలంకరణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్లాస్టిక్ రీసైక్లింగ్ అంశంతో రూపొందించిన ప్రత్యేక స్టేషన్‌లో అవగాహన బోర్డులు, సందేశాలు ఓటర్లను ఆలోచింపజేశాయి. ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకొని, ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ల వద్ద ప్రజాస్వామ్య క్షణాలను స్మరించుకున్నారు. ఓటు వేసిన ప్రతి ఓటరికి కలెక్టర్ పెన్‌తో పాటు “ఓటు” రిస్ట్ బ్యాండ్ అందించడం విశేషంగా నిలిచింది.నర్సంపేట పట్టణంలో ఆర్డీఓ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హరిత పోలింగ్ స్టేషన్, బొందబడి ప్రభుత్వ పాఠశాలలో ప్లాస్టిక్ రీసైక్లింగ్ ప్రత్యేక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో నిత్యావసర వస్తువుల తయారీ ప్రదర్శనలు ఏర్పాటు చేసి, పునర్వినియోగ ప్రాధాన్యతను చాటి చెప్పారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరాన్ని వివరించే సందేశాలు ప్రజల్లో చైతన్యం రేకెత్తించాయి.ఈ ప్రత్యేక ఏర్పాట్ల ద్వారా ఓటింగ్ ప్రక్రియను మరింత ఆహ్లాదకరంగా, బాధ్యతాయుతంగా మార్చడమే కాకుండా పోలింగ్ శాతాన్ని పెంచడమే ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. “ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బలమైన పునాది. ఓటు వేయడం మన హక్కు మాత్రమే కాదు, మన భవిష్యత్తు పట్ల మన బాధ్యత కూడా” అని ఆమె అన్నారు. ఈ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు వల్ల వోటింగ్ శాతం పెరుగుతుందని కలెక్టర్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.అదనపు కలెక్టర్ సంధ్యారాణి,జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, ఆర్డీవోలు సుమా, ఉమారాణి, జిల్లా నోడల్ అధికారులు భాగ్యలక్ష్మి, పుష్పలత, తహశీల్దార్లు విజయ్, రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు.



---

## పీడీఎస్ బియ్యం నాణ్యతపై నిలదీత

### పార్లమెంటులో కేంద్రాన్ని ప్రశ్నించిన ఎంపీ  కావ్య



**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి11(విజన్ ఆంధ్ర):** తెలంగాణలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా పంపిణీ అవుతున్న బియ్యం నాణ్యతపై లోక్‌సభలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.  మూడేళ్లుగా పీడీఎస్ బియ్యం నాణ్యతపై ఫిర్యాదుల పరిస్థితి ఏమిటి? కేంద్ర సంస్థలు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ) నిర్వహించిన తనిఖీల వివరాలేమిటి? నాణ్యతలో లోపాలు తలెత్తితే తీసుకున్న చర్యలేమిటి? సరఫరా వ్యవస్థ పర్యవేక్షణ, పారదర్శకత కోసం చేపట్టిన చర్యలేమిటి? అంటూ కేంద్రం ప్రబుత్వన్ని ఎంపీ డాక్టర్ కడియం కావ్య సమగ్రంగా వివరణ కోరారు.ఈ ప్రశ్నకు స్పందించిన కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ వెంకటేష్ జోషి తెలంగాణలో పీడీఎస్ బియ్యం నాణ్యతపై గత మూడేళ్లు, ప్రస్తుత సంవత్సరంలో ఒక్క ఫిర్యాదూ అందలేదని లోక్‌సభలో స్పష్టం చేశారు. తెలంగాణ డీసీపీ రాష్ట్రం కావడంతో, రాష్ట్ర ప్రభుత్వమే 100 శాతం నాణ్యత తనిఖీలు నిర్వహించి ధాన్యాలను కొనుగోలు చేసి, నిల్వ చేసి, కేంద్ర ప్రమాణాల ప్రకారం పీడీఎస్ ద్వారా పంపిణీ చేస్తోందని కేంద్ర మంత్రి వివరించారు. ఎఫ్‌సీఐ--రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త బృందాలు నిల్వ కేంద్రాల్లో నిర్వహించిన తనిఖీల్లో 2022--23లో 542, 2023--24లో 380, 2024--25లో 482, 2025--26లో (జనవరి వరకు) 268 తనిఖీలు జరిగాయని తెలిపారు. ఏ దశలోనూ మానవ వినియోగానికి అనర్హమైన ధాన్యం గుర్తించలేదన్నారు.పీడీఎస్ వ్యవస్థలో నాణ్యత, పారదర్శకత పెంచేందుకు విజిలెన్స్ కమిటీలు, ఈ--పాస్ యంత్రాలు, ఆధార్ ఆధారిత పంపిణీ, ఆన్‌లైన్ ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ, ‘మేరా రేషన్’ యాప్ అమల్లో ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. .వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లేవనెత్తిన ప్రశ్నతో పీడీఎస్ వ్యవస్థపై పార్లమెంట్ దృష్టి కేంద్రీకృతమైందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.